# సూర్య

www.suryaa.com

## ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

బుధవారం | 30 | అక్టోబర్ | 2024 | పేజీలు : 18




ఐలోని మల్లన్న ఆలయం నందు నందీశ్వరునికి ప్రత్యేక పూజలు



8 లో



# డిసిసి పగ్గాలు ఎవరికి దక్కేనో

## జిల్లా అధ్యక్ష పదవుల కోసం పలువురి యత్నాలు

సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, అక్టోబర్ 28: డిసిసి పగ్గాలు ఎవరికి దక్కేనో అనే వ్యాఖ్యలు నేతలు వ్యక్తం చేస్తున్నారు. జిల్లా అధ్యక్ష పదవుల కోసం పలువురు ప్రయత్నాలు ప్రారంభించారు. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో డిసిసిల ఎంపికపై అధినాయకత్వం దృష్టి సారించి నట్లు తెలుస్తోంది . స్థానిక ఎన్నికల్లో అభ్యర్థుల ఎంపిక పరంగా డిసిసి ముద్ర ఉండే అవకాశం ఉండడంతో పార్టీలో ఇప్పుడు అందరు అటు వైపే దృష్టి సారించారు. పార్టీ అధికారంలో ఉండడం జిల్లా అధ్యక్ష పదవి కావడంతో డిసిసి అధ్యక్ష నియామకం పై నేతలకు ఆసక్తి కనిపిస్తోంది. మహారాష్ట్ర ఎన్నికలు ముగిసిన వెంటనే డిసిసిలపై స్పష్టత వచ్చే మిగతా 2లో..

---

బెట్టింగ్ యాప్లతో నష్టపోయి

## దొంగగా మారిన వ్యక్తి అరెస్టు

నిందితుడు నుండి 28 లక్షల విలువగల బంగారం,

కిలో వెండి 13వేల నగదు స్వాధీనం

వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



6 లో



5 లో

అధికారుల నిర్లక్ష్యం వలనే

## నిధులు ఆలస్యం

కలెక్టర్ మేడం మా నిధులు మంజూరు చేయండి

అప్పుల బాధతో వడ్డీలు కట్టలేక పోతున్నాం

మహిళా సంఘం విఒ అధ్యక్షుల ఆవేదన

## వరంగల్ మార్కెట్‌కు 4 రోజులు సెలవులు



2 లో

## వడదెబ్బతో ఒక్కరు మృతి

భయ్యాక్కపేటలో విషాదం



8 లో



## పశుగణన వాల్ పోస్టర్లను ఆవిష్కరించిన కలెక్టర్ ప్రావిణ్య

### జనాభా లెక్కల మాదిరిగానే పశు గణన కార్యక్రమం

### ప్రతీ ఐదేళ్లకు ఒకమారు పశుగణన

హన్మకొండ ప్రతినిధి, అక్టోబర్ 29, మేజర్ న్యూస్ సూర్య:పశుగణన వాల్ పోస్టర్లను హన్మకొండ జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య ఆవిష్కరించారు.ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ...జనాభా లెక్కల మాదిరిగానే పశు సంవర్ధక శాఖ పశు గణన కార్యక్రమాన్ని చేపడుతోందని ప్రతీ ఐదేళ్లకు ఒకమారు పశువులను లెక్కిస్తోందన్నారు. ఇందులో భాగంగా ప్రస్తుతం 21వ అఖిల భారత పశు గణనను కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తుంది . గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో పశుసంపద అత్యంత కీలక మని కేంద్ర ప్రభుత్వ భావిస్తోంది. మానవ జీవన శైలిలో శాస్త్ర సాంకేతికంగా ఎంతో పురోగతి సాధించినప్పటికీ అదిక శాతం వ్యవసాయ అనుబంధ రంగంతో జీవనోపాది పొందుతున్న అంశాన్ని దృష్టిలో పెట్టుకుని కేంద్ర ప్రభుత్వం ప్రతి ఐదేళ్లకోసారి పశువుల గణన చేపడుతోంది. ఈ నేపథ్యంలో ప్రస్తుతం 21వ అఖిల భారత జాతీయ పశుగణన కార్యక్రమాన్ని చేపట్టేందుకు ప్రణాళికలు పొందించింది. జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాలు, పట్టణాలలో పశు గణను పశుసంవర్ధక శాఖ అధికారులు ప్రారంభించారు.జిల్లాలో మొత్తం 56 పశు వైద్యశాలలు ఉన్నాయి. వాటిలో రెండు ఏరియా వెటర్నరీ వైద్యశాలలు (ఏవీహెచ్), 23 ప్రైమరీ వెటర్నరీ వైద్యశాలలు (పీఏసీ), 31 పశు సబ్ సెంటర్లు ఉన్నాయి. వీటికి తోడు జిల్లాలో రెండు సంచార పశు వైద్య శాలలు పనిచేస్తున్నాయి. జిల్లా వ్యా ప్తంగా మంజూరైన 155 వివిధ స్థాయిల సిబ్బందికి గా ను సుమారు 113 మంది పనిచేస్తున్నారు. ఆయా పరిది లో ఉన్నతాధికారులు ఎంపిక చేసిన 20 సూపర్వైజర్లు, 68 ఎన్యుమరేటర్ల ఆధ్వర్యంలో ఈ పశుగణన చేపట్టనున్నా రు.. జిల్లాలో సుమారు 5,85,193 గొర్రెలు, సుమారు 1,27,818 గోజాతి పశువులున్నట్లు అంచనా ఉంది. రెవెన్యూ గ్రామం యూనిట్ గా పశు గణనను జరుపుతున్నారు. పశు గణన డిజిటల్ ఫ్లాట్ ఫారమ్ (భారత్ పశుదాన్ పోర్టల్) సమాచారాన్ని పొందుపరుస్తున్నారు.. జిల్లాలో 138 రెవెన్యూ గ్రామాలతో పాటు పట్టణాల్లో గల 57 వార్డులలో 68 మంది ఎన్యుమరేటర్లను గుర్తించి పశు గణన జరుపుతున్నారు. ఎన్యూ మరేటర్ల పనితీరు ను మండల స్థాయిలో సూపర్ వైజర్లు పర్యవేక్షిస్తున్నారు . ఇందుకు మండలానికి చెందిన వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ లకు బాధ్యతలు అప్పగించారు.ఈనెల 25వ తేదీ నుంచి పశుగణన చేపట్టారు. జిల్లా పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో వచ్చే ఏడాది ఫిబ్రవరి 28వ తేదీ వరకు పశు గణన కొన సాగనుంది. పశు వైద్య శాలల డాక్టర్లు సూపర్వైజ ర గా, గోపాల మిత్రులు,పారా స్టాఫ్ ఎన్యుమరేటర్లుగా ఈ పశుగణన కార్యక్రమం ప్రారంభించారు.డాక్టర్లు పశు గణన పర్యవేక్షిస్తున్నారు . ప్రతి ఇంటికి ఎన్యుమరేటర్ల వెళ్లి పలు అంశాలపై ఆరా తీసి వివరాలను ప్రత్యేక యాప్ ద్వారా నమోదు చేయాల్చి ఉంది. తెల్లజాతి పశువులు, నల్లజాతి పశువులు తో పాటు గొర్రెలు, మేకలు.పందులు, కుక్కలు, కోళ్లు ఇతర పెంపుడు జంతువులు వివరాలు నమోదు చేస్తున్నారు. ఆ రైతు పేరు,ఇంటి సంబర్, ఫోన్ గంబర్, పశుపుల వివరాలతో పాటు వాటి వయస్సు ఇతరత్రా వివరాలను డిజిటలైజేష ద్వారా పోర్టల్లో నమోదు చేస్తున్నారు.. సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో అఖిల భారత జాతీయ పశుగణన కార్యక్రమం వాల్ పోస్టర్లను కలెక్టర్ ప్రావిణ్యా గారు జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ కే. వెంకట్ నారాయణ, జిల్లా ఉప పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ పి శ్రీనివాస్ ఆవిష్కరించారు. పశు గణన ను విస్తృతంగా ప్రచారం చేయాలని, ప్రతి ఇంటికి వెళ్లాలని గణన ప్రాధాన్యత ను వివరించాలని ఆదేశం చారు. వాల్ పోస్టర్లను పశువైద్యశాలల ఎదుటు సంబంధిత కార్యాలయాల ఎదుట ఏర్పాటు చేస్తున్నారు. ఈ గణనతో పశువుల లెక్క పక్కాగా తేలనుంది. దీనిని ఆధారంగా చేసుకుని సంబంధిత వ్యాక్సిన్లు, ప్రభుత్వ సబ్సిడీ దానా తదితర వాటిపై ప్రభుత్వాలు సులభంగా నిర్ణయం తీసుకునే అవకాశం ఉంటుంది. నాలుగు నెలల పాటు గణన జరుగుతుంది. సర్వేకు అన్ని గ్రామాల రైతులు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో డాక్టర్స్ ప్రవీణ్, దీపిక, వినయ్, విక్రమ్, పార్థసారథి పశు వైద్యాధికారులు పాల్గొన్నారు.

## వరంగల్ మార్కెట్ కు 4 రోజులు సెలవులు

కాశిబుగ్గ 29 అక్టోబర్ మేజర్ న్యూస్ (సూర్య): వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ కు వరుసగా నాలుగు రోజులు సెలవులు రానున్నాయి. గురువారం దీపావళి, శుక్రవారం అమావాస్య, శనివారం ఆనందపు యార్డు బంద్, ఆదివారం సాధారణ సెలవు నేపథ్యంలో మార్కెట్ను మూసివేస్తున్నట్లు అధికారులు తెలిపారు, కాబట్టి రైతులు గమనించి నాలుగు రోజులు సరుకులు తీసుకుని రావద్దని విజ్ఞప్తి చేశారు. తిరిగి సోమవారం మార్కెట్ ప్రారంభమవుతుందని అధికారులు తెలుపడం జరిగింది.

# డిసిసి పగ్గాలు ఎవరికి దక్కేనో

మొదటి పేజీ తరువాయి..

అవకాశం ఉన్నట్లు పార్టీ నేతలు పేర్కొంటున్నారు. దీంతో గత అసెంబ్లీ , పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థిత్వం దక్కని నేతలు డిసిసి లపై దృష్టి సారించారు. సీనియర్లు సైతం డిసిసి రేసులో ఉన్నట్లు ప్రచారం జరుగు తుంది. పార్టీలో తమ గాడ్ ఫాదర్ల ద్వారా ప్రయత్నాలు ప్రారంభించారు. టిపిసిసి అధ్యక్షులుగా బి. మహేష్ కుమార్ గౌడ్ నియ మకంతో డిసిసి లపై అధిష్టానం దృష్టి సారించినట్లు తెలుస్తోంది. జిల్లాల నుంచి సమాచారం తెప్పించుకున్న టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ఇతర సినియర్ల తో చర్చించి తుది నిర్ణయం తీసుకుంటారని పిసిసి వర్గాలు సైతం చెబుతున్నాయి. డిసిసిలకు కొత్త కమిటీలు ఏర్పాటు చేయాలని పార్టీ భావిస్తున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో డిసిసి ఎంపిక మహారాష్ట్ర ఎన్నికల తరువాత పూర్తి స్పష్టత వచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. అయితే హనుమకొండ డిసిసి అధ్యక్షు లుగా కొనసాగుతున్న నాయిని రాజేందర్ రెడ్డి వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యేగా గెలుపొం దారు. భూపాలపల్లి డిసిసి అధ్యక్షునిగా కొనసాగతున్న ప్రకాశ్ రెడ్డి రాష్ట్ర స్థాయి కార్పొరేషన్ చైర్మన్గా నియమితులైన్నారు. జనగామ జిల్లా అధ్యక్షులుగా ఉన్న కొ మ్మురి ప్రతాప్ రెడ్డి గత ఎన్నికల బరిలో నిలిచారు. ఈ నేపథ్యంలో టిపిసిసి అధ్యక్షునిగా బి. మహేష్ కుమార్ గౌడ్ నియమకం కావడం తో పలువురు కాంగ్రెస్ నేతలు డిసిసి పదవులను ఆశిస్తున్నారు. డిసిసి అధ్యక్ష పదవులు ఆశిస్తున్న నేతలు తమ ప్రయత్నాలకు పదను పెట్టారు. పార్ల మెంట్ ఎన్నికల ముందు డిసిసి అధ్యక్ష పదవులను అధిష్టానం భర్తీ చేస్తుందని పలువురు ఆశలు పెట్టుకున్న ముందడుగు పడలేదు. తాజాగా పిసిసి అధ్యక్షుడి నియామకం నేపథ్యంలో ఈ అంశం మరో సారి తెరపైకి వచ్చింది. డిసిసి అధ్యక్ష పీఠం పై ఆశలు పెట్టుకున్న వారు తిరిగి తమ ప్రయత్నాలు మొదలు పెట్టారు.

### స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో...

స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ప్రస్తుతం డిసిసి అధ్యక్ష నియామకం పై పార్టీలో అసక్తి కనిపిస్తోంది. ఈ ఎన్నికల్లో అభ్యర్థుల ఎంపిక పరంగా డిసిసి ముద్ర ఉండే అవకాశం ఉండడంతో పార్టీలో ఇప్పుడు అందరు అటు వైపే దృష్టి సారించారు. ముఖ్యనేతలు తమ గాడ్ ఫాదర్ ద్వారా ప్రయత్నాలు ప్రారంభించించారు.

# సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే విజయవంతంగా నిర్వహించాలి

### రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు

### నవంబర్ 6 నుంచి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణ

### సర్వే షెడ్యూల్ పై విస్తృతంగా ప్రచారం నిర్వహించాలి

హనుమకొండ సూర్య ప్రతినిధి, అక్టోబర్ 29, మేజర్ న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే విజయవంతంగా నిర్వహించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు.మంగళవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు మధిర తహసిల్దార్ కార్యాలయం నుంచి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పై రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి, ఇతర ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పై సమీక్షించారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణకు తయారు చేసిన ప్రణాళిక, సర్వే ఉద్దేశం, జిల్లా స్థాయిలో కలెక్టర్ లు తీసుకోవాల్సిన చర్యలు మొదలగు అంశాలను ఉప ముఖ్యమంత్రి వివరించారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణ విధి విధానాలను క్యాబినెట్ సమావేశంలో చర్చించి ఆమోదించామని తెలిపారు. సర్వేలో ప్రజల సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి రాజకీయ, కుల వివరాలను సేకరిస్తామని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఉన్నతమైన ఆలోచనతో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే చేపడుతుందని, తీసి ఎస్సీ ఎస్టీ ఇతర బలహీన వర్గాల అభ్యున్నతి కోసం వివిధ సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ అవకాశాల వారికి మెరుగు పరచడానికి తగిన ప్రణాళికలు తయారు చేసేందుకు ఈ సర్వే ఉపయోగిస్తామని ఉప ముఖ్యమంత్రి అన్నారు.ప్రజా ప్రభుత్వం చేపట్టే సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే లక్షల మంది జీవితాల్లో మార్పు తీసుకుని వస్తుందని, అధికారులు వివరాలను సేకరించే క్రమంలో జాగ్రత్తలు పాటించాలని అన్నారు. 150 కుటుంబాలకు ఒక ఎన్యుమరేటర్ ఉండేలా ఈబీ మ్యాప్ లను అప్ డేట్ చేయాలని, ఎన్యుమరేటర్ కు నిర్దిష్టమైన ఎన్యుమరేషన్ బ్లాక్ (ఈబీ) కేటాయించాలని, 10 ఈబీ బ్లాక్ లకు డేటా సేకరణ పర్యవేక్షణకు సూపర్వైజర్ ఉండాలని, సూపర్ వైజర్ 10 శాతం ఇండ్లను ర్యాండం గా ఎంచుకొని డేటా వివరాలు తనకి చేయాలని ఉప ముఖ్యమంత్రి తెలిపారు.సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణకు ప్రతి మండలానికి ఒక జిల్లా స్థాయి అధికారులు నోడల్ అధికారిగా




నియమించాలని, ఇలాంటి పెద్ద స్థాయి సర్వేలలో గత అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వాలని, ఎన్యుమరేటర్ సూపర్వైజర్ లకు అవసరమైన శిక్షణ అందించాలని అన్నారు. సర్వే నిర్వహణకు అవసరమైన ఫారంలు మార్గదర్శకాలు ముద్రణ స్టేషనరీ ఏర్పాట్లు చేయాలని, ఇండ్ల జాబితా చేపట్టాలని అన్నారు. జిల్లా కలెక్టర్ ల బాధ్యతలు స్పష్టంగా తెలియజేశామని, ఏ ఇండ్లు మిస్ కాకుండా ఇండ్ల జాబితా ప్రక్రియ పూర్తి చేయాలని, షెడ్యూల్ రూపకల్పన, స్టీకర్, అవసరమైన సామాగ్రి సేకరణ పూర్తి చేయాలని ఆదేశించారు. సిద్దిపేట నుంచి పాల్గొన్న రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణ చరిత్రలో నిలిచి పోయే ప్రక్రియ అవుతుందని అన్నారు. సర్వే నిర్వహణ పై శాసనసభ తీర్మానం ప్రవేశపెట్టి, క్యాబినెట్ లో ఆమోదం పొంది సంబంధిత ఉత్తర్వులు జారీ చేశామని అన్నారు. నల్గొండ నుంచి పాల్గొన్న రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ సర్వే నిర్వహణ షెడ్యూల్ ప్రజలకు తెలిసేలా విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు. సర్వే పూర్తి చేసిన ఇంటికీ స్టిక్కర్ అంటించాలని అన్నారు. నవంబర్ 6 నుంచి సర్వే ప్రారంభమవుతుందని, నవంబర్ నెల చివరి వరకు ప్రతి ఇంటి సర్వే పూర్తిచేసే వివరాలు ఆన్ లైన్ లో పక్కాగా నమోదు చేయాలని అన్నారు. మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ ఎన్యుమరేటర్ లతో ఇంటింటి సర్వే నిర్వహించడం ఎంత ముఖ్యమో, ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి డాటా ఎంట్రీ వివరాలను తప్పులు లేకుండా ఎంట్రీ చేయడం అంతే ముఖ్యమని అన్నారు. అనంతరం ధాన్యం కొనుగోలు పై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సమీక్షిస్తూ జిల్లాలలో నిర్దేశించుకున్న ప్రణాళిక ప్రకారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను పూర్తి స్థాయిలో వెంటనే ప్రారంభించాలని మంత్రి ఆదేశించారు. జిల్లాలో వచ్చే ధాన్యం దిగుబడి, అందుబాటులో ఉన్న గోడౌన్ సామర్థ్యం మేరకు అవసరమైతే ఇంటర్మీడియట్ గోడౌన్లను సిద్ధం చేసుకోవాలని అన్నారు.మిల్లింగ్ చార్జీలు గతంలో చాలా తక్కువగా ఉండేవని, వీటిని పెంచేందుకు క్యాబినెట్ సబ్ కమిటీ సిఫార్సు చేసిందని అన్నారు. ఇతర రాష్ట్రాల నుంచి మన కొనుగోలు కేంద్రాలకు ధాన్యం రాకుండా చూడాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో హనుమకొండ జిల్లా కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జడ్పీ సీఈవో విద్యాలత, సీపీవో సత్యనారాయణ రెడ్డి, డీపీవో లక్ష్మీరమాకాంత్, డీఈవో వాసంతి, జీడబ్ల్యూఎంసీ కాజీపేట్ డివిజన్ కమిషనర్ రవీందర్, పరకాల మున్సిపల్ కమిషనర్ నరసింహ, ఇతర అధికారులు పాల్గొన్నారు.



# ఖచ్చితత్వంతో పశుగణన నమోదు చేపట్టాలి

### పశు గణనకు ప్రజలు సహకరించాలి

### అఖిల భారత పశుగణన పోస్టర్ ఆవిష్కరించిన కలెక్టర్ దివాకర టిఎస్



ములుగు, సూర్యప్రతినిధి అక్టోబర్ 29 (మేజర్ న్యూస్): జిల్లాలో అత్యంత ఖచ్చితత్వంతో పశు గణాంకాల నమోదు చేపట్టాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్. అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ ఛాంబర్లో పశు గణన వాల్పోస్టర్ ను జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్., అదనపు కలెక్టర్ రెవిన్యూ సి.హెచ్. మహేందర్ జి, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి కె. కొమురయ్య తో కలసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఈనెల 29 నుండి నాలుగు నెలల పాటు (29 ఫిబ్రవరి 2025 వరకు) 21వ జాతీయ పశు గణన ప్రక్రియ చేపట్టడం జరుగుతున్నదని, ఇందుకోసం. జిల్లాలో 28 మంది పశుగణనకర్తలు, 9 మంది పర్యవేక్షకులను నియమించినట్లు తెలిపారు. జిల్లాలోని 9 మండలాలు 336 రెవెన్యూ గ్రామాల్లో పశు గణన జరుగుతుందన్నారు. జిల్లాలోని 99459 మంది కుటుంబాలను సర్వేచేసి గేదెలు, ఆవులు, కోళ్లు, గొర్రెలు, మేకలు ఇలా 16 రకాల పశువులు, జీవాల సంఖ్యను లెక్కించి, యాప్లో నమోదు చేయనున్నట్లు వివరించారు. పశు గణన ఆధారంగా నిధులతో పాటు వ్యాధినిరోధక టీకాలు, నట్టల వ్యాధి నివారణ మందులు వంటివి సరఫరా అవుతాయని ఈ నేపథ్యంలో ప్రజలు, రైతులు గణనకర్తలకు సహకరిస్తూ కచ్చితమైన వివరాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నోడల్ అధికారి డాక్టర్ నరసింహ, డాక్టర్ బీ.నవత, పశు వైద్యాధికారులు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగం సాధించిన వారిని సన్మానించిన కార్పొరేటర్



గీసుగొండ అక్టోబర్ 29 మేజర్ న్యూస్ (సూర్య) వరంగల్ మహానగర పాలక సంస్థ 16వ డివిజన్ పరిధిలోని ధర్మారంలో ఇటీవల విడుదలైన డీఎస్సీ ఫలితాల్లో ప్రభుత్వ ఉద్యోగం (సెకండరీ గ్రేడ్ టీచర్) సాధించిన వారిని కార్పొరేటర్ సుంకరి మనీషా శివకుమార్ సన్మానించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఎన్నో కష్టాలకు ఓర్చుకొని పట్టుదలతో ఉద్యోగాలు సాధించిన ఏలిగేటి చంద్రకళ ,ఓఅయేషా తబ్బుసం,సిలివేరు అనిల్ లను అభినందించారు.ఉపాధ్యాయ వృత్తి ద్వారా ఉన్నత విలువలు కలిగిన విద్యార్థులను సమాజానికి అందించాలని ఆకాక్షించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గోలి రాజయ్య, నాసం కృష్ణ, గోదాసి ఈశ్వర్,అంకేశ్వరపు సాయి, బొల్లం శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబానికి సహాయంగా బియ్యం అందజేత



పర్వతగిరి ( అక్టోబర్ 28 )సూర్య న్యూస్: పర్వతగిరి మండలం వడ్లకొండ గ్రామానికి చెందిన కొంగ మల్లయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా మంగళవారం రోజు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి 50 కేజీల బియ్యం ఆర్థిక సహాయం అందించి అనంతరం ఇదే గ్రామానికి చెందిన పోతుగంటి వెంకటేశ్వర్లు ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి 50 కేజీల బియ్యం ఆర్థిక సహాయం అందించిన వడ్లకొండ మాజీ సర్పంచ్ అమడగాని రాజు యాదవ్,ఈ కార్యక్రమంలో కరిమిళ్ళ దుర్గారావు, జుట్టు కొండ కోటి, నాగన్న, బైరి వెంకన్న, దాడి సదానందం, మద్దెబోయిన రాజన్న, పాయిలి సత్తయ్య, ఎర్రం రమేష్, గుర్రాల సదానందం, కొంగ కట్టమల్లు, సమ్మయ్య, కుడికాల సునీల్, కన్నె హరీష్, సతీష్, మరియు బంధుమిత్రులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల ఫోరం డివిజన్ ఉపాధ్యక్షులుగా సునీల్ కుమార్



చెన్నారావుపేట అక్టోబర్ 29 (సూర్య మేజర్ న్యూస్): తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నర్సంపేట డివిజన్ ఉపాధ్యక్షులుగా సింగారపు సునీల్ కుమార్ ను నియమించారు. మండలంలోని జల్లి గ్రామానికి చెందిన సునీల్ కుమార్ ను తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నర్సంపేట డివిజన్ ఉపాధ్యక్షులుగా నియమిస్తున్నట్లు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర చైర్మన్ చీమ శ్రీనివాస్ నియామకపు ఉత్తర్వులను మంగళవారం అందించారు. ఈ పదవి రావడానికి కృషిచేసిన రాష్ట్ర, జిల్లా, డివిజన్, మండల కమిటీ బాధ్యులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## పంచాయతీ కార్యదర్శుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

### ఎంపీడీవో నల్ల శ్రీవాణికి వినతి



చెన్నారావుపేట అక్టోబర్ 29 (సూర్య మేజర్ న్యూస్): పంచాయతీ కార్యదర్శుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని తెలంగాణ పంచాయతీ సెక్రెటరీస్ ఫెడరేషన్ మండల అధ్యక్షులు గొడిశాల వికాస్ గౌడ్ అన్నారు. మంగళవారం చెన్నారావుపేట ఎంపీడీవో నల్ల శ్రీవాణి, మండల పంచాయతీ అధికారి అంబటి శ్రీధర్ రాజులకు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఔట్ సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులర్ చేయాలన్నారు.అలాగే జూనియర్ పంచాయతీ కార్యదర్శుల నాలుగు సంవత్సరాల పని కాలాన్ని సర్వీస్ కాలంగా పరిగణించాలన్నారు. అదేవిధంగా గ్రామ పంచాయతీలకు నిధులు విడుదల చేసి పంచాయతీ కార్యదర్శుల పై పని భారాన్ని తగ్గించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ పంచాయతీ సెక్రెటరీస్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి నిట్టు, ఉపాధ్యక్షురాలు గడ్డ ప్రమీల, కోశాధికారి కత్తెరపల్లి రాజు, కమిటీ సభ్యులు రాజ్ కుమార్, వీరన్న, శ్యామ్, అవినాష్, రంజిత్, మమత, ఉష, రవి, మహేష్, శ్రీనాథ్, తదితరులు పాల్గొన్నారు.




## సైబర్ క్రైమ్ నెట్ వర్క్ హ్యాకింగ్ గూర్చి అవగాహన

వేలేరు అక్టోబర్ 29 సూర్య న్యూస్ : నేటి ఆధునిక యుగంలో కంప్యూటర్ నెట్ వర్క్ లను హ్యాకింగ్ దుర్వినియోగం అనధికారికంగా జరుగుతూ బ్యాంక్ వినియోగ దారులకు వివిధ రకాలుగా ఫోన్ లు చేసి ఎకౌంట్ లో ఉన్న డబ్బులను దోచేస్తున్నారని వేలేరు ఎస్ బి ఐ బ్యాంక్ మేనేజర్ అక్తర్ ఉన్నీస తెలిపారు. మంగళవారం వేలేరు మండలకేంద్రంలోని గ్రామపంచాయితీకార్యాలయంలో ఏర్పాటు చేసిన మాట్లాడారు.సైబర్ నేరగాళ్లు ఫోన్ లు చేసి మీ ఫోన్ కు ఓటిపి వచ్చింది అని చెప్పి మీ ఎకౌంట్ లో ని డబ్బులు మాయం చేస్తున్నారు కాబట్టి అటువంటి సైబర్ క్రైమ్ నేరగాళ్ల ఉచ్చులో పడి మోసపోకూడదని అన్నారు , ఎవ్వరైనా సైబర్ క్రైమ్ బారిన పడినట్లైతే 1930,100 డయల్ కు ఫోన్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎ పి ఎం జయసుధ,ఫీల్ ఆఫీసర్ శ్రావణ్ కుమార్, ఆఫీసర్ వేదామృతా,అసిస్టెంట్ ఫీల్ ఆఫీసర్ మక్కల శ్రీకాంత్ , బిల్లా విజయ,మహిళలా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు ఎంపికైన ఉప్పరపల్లి విద్యార్థిని శ్రీజ

### అభినందించిన పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జయ



చెన్నారావుపేట అక్టోబర్ 29 (సూర్య మేజర్ న్యూస్): వరంగల్ ఉమ్మడి జిల్లా స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్ జి ఎఫ్ ఐ) అండర్ 14 ఖోఖో బాల బాలికల పోటీలలో చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏడవ తరగతి విద్యార్థిని గునిగంటి శ్రీజ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు తేజావత్ జయ, వ్యాయామ ఉపాధ్యాయురాలు వీరగోని స్వప్నలు మంగళవారం తెలిపారు. రాష్ట్ర స్థాయి పోటీలు వచ్చే నెల 2, 3, 4 తేదీలలో కామారెడ్డి జిల్లాలో జరుగుతాయని తెలిపారు.రాష్ట్రస్థాయి పోటీలలో కూడా శ్రీజ అత్యుత్తమ ప్రతిభ కనబర్చాలని కోరారు. విద్యార్థి శ్రీజను ఉప్పరపల్లి విద్యార్థులు క్రీడారంగంలో ముందంజలో ఉండడానికి కృషి చేస్తున్న వ్యాయామ ఉపాధ్యాయురాలు స్వప్న కృషిని ప్రధానోపాధ్యాయురాలు జయ, ఉపాధ్యాయులు ఎస్ సునీత, రాగి శశిధర్, కె సంతోష్ కుమార్, పిన్నింటి బాలాజీ రావు, ఉదయ్ కుమార్, సిహెచ్ మాధవి, ఎల్ మొగిలి, జి సుందర్, కె.మాధవి, వర్ధెల్లి సతీష్ కుమార్, రమాదేవి, హంస రామకృష్ణ, జూనియర్ అసిస్టెంట్ జాహెద్, క్రాఫ్ట్ టీచర్ చింతకింది ఇందిర లు అభినందించారు.

## తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల కోశాధికారిగా సాంబయ్య



చెన్నారావుపేట అక్టోబర్ 29 (సూర్య మేజర్ న్యూస్): తెలంగాణ ఉద్యమకారుల ఫోరం చెన్నారావుపేట మండల కోశాధికారిగా నర్మెట సాంబయ్యను నియమించినట్లు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం వరంగల్ జిల్లా అధ్యక్షులు నందగిరి రజినీకాంత్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఉద్యమ కారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్, మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు జ్యోతిరెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల సాంబరావుల ఆదేశాల మేరకు మంగళవారం నియామక పత్రం అందించారు. ఈ సందర్భంగా సాంబయ్య మాట్లాడుతూ నా పై నమ్మకంతో నన్ను నియమించిన రాష్ట్ర, జిల్లా, డివిజన్, మండల కమిటీల నాయకులందరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఉద్యమ కారులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ పని చేస్తానని తెలిపారు. ఈ కార్య క్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కొడగాని రాజవీరు, జిల్లా ఉపాధ్యక్షులు మల్లాడి వీరారెడ్డి, వరంగల్ జిల్లా మీడియా అధికార ప్రతినిది నర్మెట్ట యాదగిరి, డివిజన్ కన్వీనర్ బొట్ల పవన్, నర్సం పేట డివిజన్ ప్రధాన కార్యదర్శి నమిండ్ల సురేష్ , డివిజన్ ఉపాధ్యక్షులు సింగారపు సునీల్, నల్లబెల్లి అధ్య క్షులు భాస్కర్ ,తీగల అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## పర్మినెంట్ పంచాయతీ కార్యదర్శిని నియమించాలి

### -కత్తిగూడెం గ్రామస్థుల డిమాండ్



మంగపేట, అక్టోబర్ 29, సూర్య(మేజర్ న్యూస్):ములుగు జిల్లా మంగపేట మండలంలోని కత్తిగూడెం గ్రామ పంచాయతీలో పర్మినెంట్ కార్యదర్శి లేక పోవడంతో ఇబ్బందులు పడుతున్నామని ఆ గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. ఇంచార్జ్ కార్యదర్శి ఉండటంతో గ్రామ సభలు పెట్టకుండానే తీర్మానాలు చేసి బిల్లు చేసుకుంటున్నారని ఆరోపిస్తున్నారు. గ్రామంలో ఏదైనా సమస్యపై అడగాలని వెళ్లిన సమయానికి అందు బాటులో ఉండటం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా ఇటీవల గ్రామంలో ఏర్పాటు చేసిన వీధి దీపాల బిల్లులలో జాప్యం జరిగిందని, గ్రామస్థులకు ఎవరికి సమాచారం ఇవ్వకుండా గ్రామ సభ ఏర్పాటు చేయకుండా ఇష్టానుసారంగా తీర్మానాలు చేసుకుని బిల్లులు చేసుకున్నారని ఆరోపించారు. వెంటనే సంబంధిత ఉన్నత అధికారులు ఈ విషయంపై దృష్టి సారించి తమ గ్రామంలో పర్మినెంట్ పంచాయతీ కార్యదర్శిని ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో గ్రామస్థులు సత్యం, సీతారాములు, నానాజీ, చిన్నబజారు, వీరాస్వామి, కిషోర్, మహేష్, రాజు, మురళి తదితరులు పాల్గొన్నారు.

## నూతన తాహసిల్దార్ ను కలిసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



తాడ్వాయి అక్టోబర్ 29మేజర్ న్యూస్ సూర్య: మండల నూతన తాహ సిల్దార్ గా బాధ్యతలు చేపట్టిన గిరి బాబు ను మంగళ వారం కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాద పూర్వకంగా కలసీ శాలువతో సత్కరించి పుష్ప గుచ్చం అందజేసి శుభాకంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాడ్వాయి మండల అధ్యక్షులు బొల్లు దేవేందర్ ముదిరాజ్,మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎండీ ముజఫర్,జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రేగ కల్యాణి, సహకార సంఘం చైర్మన్ పాక సాంబయ్య , తాడ్వాయి మాజీ సర్పంచ్ ఇర్ప సునీల్ దొర, నర్సాపూర్ మాజీ సర్పంచ్ మంకిడి నరసింహస్వామి, సింగిల్ విండో డైరెక్టర్లు యానాల సిద్ది రెడ్డి, రంగ రబోయిన జగన్, గ్రామ కమిటీ అధ్యక్షులు పాక రాజేందర్,రంగపూర్ మాజీ సర్పంచ్ ఇర్ప సూర్య నారాయణ,జక్రియ, వంగరి రమేష్, మోటం లక్ష్మయ్య,కుంజ నారాయణ,రెహమాన్ , మంకిడి ప్రశాంత్, యువజన నాయకులు మర్రి నరేష్, శనిగరపు చిరంజీవి, మండల నాయకులు బండారి చంద్రయ్య,బేతరీ నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు విధుల పై అవగాహన కోసమే ఓపెన్ హౌజ్

### ప్రతి అంశంపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలి

### భూపాలపల్లి జిల్లా ఎస్పి కిరణ్ ఖరే

భూపాలపల్లి సూర్య ప్రతినిధి అక్టోబర్ 29 మేజర్ న్యూస్: విద్యార్థులకు పోలీసు విధుల పై అవగాహన కోసమే ఓపెన్ హౌజ్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే తెలిపారు. పోలీసు అమరవీరుల సంస్మరణ (ఫ్లాగ్ డే) వారోత్సవాల్లో భాగంగా మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఓపెన్హౌస్ కార్యక్రమం నిర్వహించగా, ముఖ్య అతిథిగా ఎస్పి కిరణ్ ఖరే పాల్గొని, ఓపెన్ హౌస్ కార్యక్రమం ప్రారంభించారు. భూపాలపల్లి పట్టణానికి చెందిన 500 మంది,ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులు ఓపెన్ హౌస్





కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్పి కిరణ్ ఖరే స్వయంగా పిల్లలకు పోలీసులు ఉపయోగించే ఆయుధాలు బీడీ టీమ్ ఎక్విప్మెంట్, నూతన చట్టాల పై, షీ టీమ్స్, భరోసా సెంటర్స్ , కమ్యూనికేషన్ సిస్టం, ఫింగర్ ప్రింట్ డివైస్ ల వల్ల కలిగే ఉపయోగాలు, డాగ్ స్క్వాడ్, ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనలు సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల లో భాగంగా భూపాలపల్లి జిల్లా పరిధిలో పలు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, గంజాయి, డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల వల్ల కలిగే నష్టాలు డయల్ 100, పై కూడా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి (ఆపరేషన్) బోనాల కిషన్, భూపాలపల్లి డిఎస్పి సంపత్ రావు, భూపాలపల్లి సిఐ నరేష్ కుమార్, గౌడ్ రిజర్వ్ ఇన్స్పెక్టర్లు నగేష్, కిరణ్, రత్నం, శ్రీకాంత్, ఆర్ఎస్ఐలు,, జిల్లా పరిధిలోని ఎస్సైలు పాల్గొన్నారు. వివిధ పాఠశాల కళాశాలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు.

## గుట్కా పట్టివేత

వేలేరు అక్టోబర్ 29 సూర్య న్యూస్: మండల కేంద్రం లో పెట్రోలింగ్ చేస్తుండగా ప్రభుత్వంచే నిషేదించబడిన గుట్కా అమ్ముతున్నారన్నా సమాచారం తో అజమాద్ పాషా మరియు కండకట్ల మణెమ్మ ల దగ్గర నుండి రూ,1690 విలువైన గుట్కా పట్టుకోవడం జరిగిందని కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నమని స్థానిక ఎస్ ఐ, అజ్మీరా సురేష్ తెలిపారు.

## జనార్దన్ గౌడ్ కు మోకుదెబ్బ నాయకుల నివాళులు



నర్సంపేట అక్టోబర్ 29 మేజర్ న్యూస్ (సూర్య): పట్టణం లోని ద్వారకపేటకు చెందిన సట్ల జనార్దన్ గౌడ్ అనారోగ్యం తో మంగళవారం ఉదయం స్వర్గస్తులయ్యారు. విషయం తెలిసిన గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్,నాయకులు కీ. శే. జనార్దన్ గౌడ్ పార్తీవ దేహం పై పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో మోకు దెబ్బ జిల్లా అధ్యక్షులు గోపగాని వెంకన్న గౌడ్, రాష్ట్ర కార్యదర్శి మద్దెల సాంబయ్య గౌడ్, కౌన్సిలర్ రామసహాయం శ్రీదేవి సుధాకర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు శీలం వీరన్న గౌడ్, జిల్లా కార్యదర్శి కొండి రాము గౌడ్,మాచర్ల ఐలుమల్లు గౌడ్,వేముల రవి గౌడ్, బూర్గు సాంబయ్య గౌడ్,సట్ల నర్సయ్య గౌడ్, సట్ల సతీష్ గౌడ్, కుర్ర వెంకన్న గౌడ్, కుర్ర రాజు గౌడ్,కొయ్యేడి శ్రీనివాస్ గౌడ్, రామగిరి రాజేష్ లు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి బియ్యం పంపిణీ



చెన్నారావుపేట అక్టోబర్ 29 (సూర్య మేజర్ న్యూస్): మండలంలోని పాత మగ్దుంపురం గ్రామానికి చెందిన మహమ్మద్ సుల్తానా ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. గ్రామ కాంగ్రెస్ నాయకులు మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. అనంతరం మృతురాలి కుటుంబానికి 50 కిలోల బియ్యంను ఆర్థిక సహాయంగా అందించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు ననుమాస వీరస్వామి, మాజీ ఉపసర్పంచ్ ననుమాస కర్ణాకర్, సీనియర్ నాయకులు పోలెపల్లి బిక్షపతి, శంకేసి రంజిత్, గాండ్ల రాజేందర్, కల్వచర్ల నరేందర్, అఫ్జల్, తదితరులు పాల్గొన్నారు.

## కోడిపందాల స్థావరాలపై పోలీసుల దాడి

### పదిమంది అరెస్టు రెండు కోళ్లు నగదు స్వాధీనం




గణపురం అక్టోబర్ 29 మేజర్ న్యూస్ సూర్య: గణపురం మండల కేంద్రంలో సోమవారం రాత్రి గణపురం పోలీసులు కోడిపందాల స్థావరాలపై దాడులు చేసి పలువురిని అదుపులోకి తీసుకున్నారు. రెండవ ఎస్ఐ పి.లాల్, సిబ్బంది యాకేష్,, రంగయ్య, సందీప్, ప్రశాంత్, లతో కలిసి పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా కొంతమంది వ్యక్తులు కొత్తపల్లి సమీపంలో మక్తుమ్ అలీ ఇంటి వద్ద స్థలం లో ప్రభుత్వం నిషేదించిన కోడి పందెలను ఆడుతున్నట్లు గుర్తించారు. పది మంది వ్యక్తులు ఉన్నట్లు గుర్తించారు. అందులో ఇద్దరి వద్ద రెండు కోళ్ళు దొరికినట్లు తెలిపారు. పందాల వద్ద ఉన్న పది మందిని అదుపులోకి తీసుకుని విచారించగా షబ్బీర్ , బాబా మహబూబ్ ఎండి అబ్బాస్ సైదు నన్నే సహేబ్ సాదిక్ ఎండి. సలాబత్ ఖాన్ ఇమామ్ బడేసాహేబ్ లు ఉన్నట్లు గుర్తించారు మండల కేంద్రానికి చెందిన వీరందరూ బోళ్ల వ్యాపారం చేస్తున్నట్లు ఎస్ఐ రేఖ అశోక్ తెలిపారు.వారి వద్ద నుండి రెండు పందెం కోళ్ళు రూ. 1000 స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.




## అధికారుల నిర్లక్ష్యం వలనే నిధులు ఆలస్యం

**కలెక్టర్ మేడం మా నిధులు మంజూరు చేయండి**

**అప్పుల బాధతో వడ్డీలు కట్టలేక పోతున్నాం**

**మహిళా సంఘం విఓ అధ్యక్షుల ఆవేదన**



ఖానాపూరం అక్టోబర్ 29,సూర్య మేజర్ న్యూస్ : ఖానాపూరం మండలం లోని మహిళ సంఘము విఓ అధ్యక్షుల ఆవేదన నూతనంగా వచ్చిన ప్రభుత్వం అమ్మ ఆదర్శ కమిటీ పాఠశాలల చైర్మన్ గా నియమించి పాఠశాల అభివృద్ధి కి పాటుపడుట కొరకు వీరిని ఏంపిక చేసి వారితో పాఠశాల కు సంబందించిన మైనర్ రిపేర్స్ పనులు,టాయిలెట్స్ రినోవ్వేషన్ డ్రింకింగ్ వాటర్ మరియు విద్యుత్, మైనర్ రిపర్స్ సంబందించిన పనులు పూర్తి చేపించి, పూర్తి చేసిన పనులకు నిధులు మంజూరు కావడం లేదు నూతన ప్రభుత్వం వచ్చాక మొదట సరిగా మహిళలకు ఇచ్చినా ప్రభుత్వం, మహిళ సమైక్య వివో అధ్యక్షులకు (ఏఏపీసీ) పాఠశాల ల పనులు పాఠశాల ప్రారంభం కాకముందే పూర్తి చేయాలని ఆదేశాలు ఇచ్చి పూర్తి చేసి 5 నెలలు కావంచిన నిధులు మంజూరు చేయడం లేదు, వివో అధ్యక్షులకు బయట అప్పుగా తీసుకొచ్చినటువంటి డబ్బులకు వడ్డీలు కట్టలేక నా నా కష్టాలు పడుతున్నారు. అధికారుల నిర్లక్ష్యం వల్లనే ఫైల్స్ మూడుసార్లు ఎంబీ రికారడ్స్ ఫైల్స్ మండలానికి వచ్చి తిరిగిపోయినట్లు సమాచారం మహిళల కు ఇలాంటి కాంట్రాక్టు పనుల విషయాలు తెలియదు ఇలాంటివి పాఠశాల పనులు ఇచ్చి వారిని ఇబ్బంది పెడుతున్నారని వారు అంటు న్నారు. మండలం సంబంధించిన అధికారులు నిర్లక్ష్యం వలనే ఇలా జరుగుతుందని వారు తెలిపారు.సంబంధిత జిల్లా మరియు మండల స్థాయి అధికారులు పట్టించుకోని అమ్మ ఆదర్శ కమిటీ పూర్తి చేసిన పాఠశాలల పనుల నిధులు మంజూరు చేయాలని వివో అధ్యక్షులు కోరారు.

# ఇంటింటి కుటుంబ సర్వేను

# విజయవంతంగా నిర్వహించాలి

**వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రి భట్టి విక్రమార్క**



భూపాలపల్లి సూర్య ప్రతినిధి అక్టోబర్ 29 మేజర్ న్యూస్:సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను విజయవంతంగా నిర్వహించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు. మంగళవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు మధిర తహసీల్దార్ కార్యాలయం నుంచి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పై రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి, ఇతర ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ కు ఐడిఓసి కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణకు తయారు చేసిన ప్రణాళిక, సర్వే ఉద్దేశ్యం, జిల్లా స్థాయిలో కలెక్టర్ లు తీసుకోవాల్సిన అంశాలను ఉప ముఖ్యమంత్రి వివరించారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే (సామాజిక ,ఆర్థిక ,విద్య ,ఉపాధి, రాజకీయ, కుల సర్వే ) నిర్వహణ విధి విధానాలను క్యాబినెట్ సమావేశంలో చర్చించి ఆమోదించినట్లు తెలిపారు. ఈ సర్వేలో ప్రజల సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల వివరాలను సేకరిస్తారని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఉన్నతమైన ఆలోచనతో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే చేపడుతుందని, ఎస్సీ, ఎస్టీ, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ అంశాలపై తగిన ప్రణాళికలు తయారు



చేసేందుకు ఈ సర్వే ఉపయోగపడుతుందని అన్నారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే లక్షల మంది జీవితాల్లో మార్పు తీసుకుని వస్తుందని, అధికారులు వివరాలను సేకరించే క్రమంలో జాగ్రత్తలు పాటించాలని అన్నారు. ప్రతి ఇంటి నుంచి పక్కాగా వివరాలు సేకరణ జరగాలని, దానికి తగిన విధంగా ప్రణాళిక తయారు చేయాలని అన్నారు. ఎన్యుమరేషన్ సమయంలో కుటుంబ యజమాని నుంచి సేకరించే సమాచారం గోప్యంగా ఉంచబడుతుందని తెలిపారు. సీఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ జిల్లా యంత్రాంగం సమన్వయంతో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. జిల్లా కలెక్టర్ లు బాధ్యతలు స్పష్టంగా తెలియచేయాలని తెలిపారు. ఒక్క ఇల్లు కూడా సర్వే కాకుండా ఇండ్ల జాబితా సేకరణ ప్రక్రియ పూర్తి చేయాలని అన్నారు. షెడ్యూల్ రూపకల్పన, స్టిక్కర్స్ వంటి అవసరమైన సామాగ్రి సేకరణ పూర్తి చేయాలని ఆదేశించారు.రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి మాట్లాడుతూ, సర్వే నిర్వహణ షెడ్యూల్ ప్రజలకు తెలిసేలా విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు. సర్వే పూర్తి చేసిన ప్రతి ఇంటికి స్టిక్కర్ అంటించాలని అన్నారు. నవంబర్ 6 నుంచి సర్వే ప్రారంభమవుతుందని, నవంబర్ నెల చివరి వరకు ప్రతి ఇంటి సర్వే పూర్తిచేసి వివరాలు ఆన్ లైన్ లో పక్కాగా నమోదు చేయాలని అన్నారు. మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ, ఎన్యుమరేటర్ లతో ఇంటింటి సర్వే నిర్వహించడం ఎంత ముఖ్యమో, ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి డాటా ఎంట్రీ వివరాలను తప్పులు లేకుండా ఎంట్రీ చేయడం అంతే ముఖ్యమని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డిపిఓ నారాయణ రావు, సిపిఓ బాబూరావు, ఆర్డిఓ మంగిలాల్ జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సుజాత విద్యానికేతన్ హై స్కూల్లో హరిత దీపావళి వేడుకలు

**కాలుష్య రహిత పర్యావరణం కోసం హరిత దీపావళి**

హసన్పర్తి, అక్టోబర్ 29, మేజర్ న్యూస్ (సూర్య). 66వ డివిజన్ హసన్పర్తి మండల కేంద్రంలోని సుజాత విద్యా నికేతన్ ఉన్నత పాఠశాల లో మంగళవారం పర్యావరణ మిత్ర ఎన్జీసీ యూనిట్ ఆధ్వర్యంలో కాలుష్య రహిత దీపావళి కార్యక్రమము జరిగినది. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ఆకుతోట శాంతారామ్ కర్ణ మాట్లాడుతూ.. మన భారతీయులు జరుపుకునే అనేక పండుగలలో అత్యంత భక్తిశ్రద్ధలతో విశిష్టమైన పూజాదికాలతో, దీపాల వరుసలతో దీపాలు వెలిగించి నిర్వహించుకునే పండుగ దీపావళి అని అన్నారు. దీపాల పండుగను కాలుష్య రహిత దీపావళిగా జరుపుకోవాలని కోరారు. దీపావళి పండుగ సందర్భంగా ప్రమాదకరమైన రసాయనాలు బేరియం, సల్ఫర్ నైట్రేట్, ఆర్ సెనిక్ మెగ్నిషియం, సోడియం, సీసంలతో కలిపిన బాణసంచా కాల్చడం వలన హృద్రోగాలు, మూత్రపిండ వ్యాధులు,






మెదడుతో పాటు దేహంలోని ప్రతి అవయవం పైన దుష్ప్రభావాలు చూపుతాయన్నారు. టపాసులు పేల్చినప్పుడు 160 -200 డిసిబుల్ల శబ్దాలు వెలువడి చెవుల్లోని కర్ణభేరి దెబ్బ తినడం, గుండెపోటు వచ్చే అవకాశం ఉందన్నారు. టపాసులు కాల్చడం వలన శబ్ద, వాయు కాలుష్యం ఏర్పడి వాతావరణంలో స్వచ్ఛమైన గాలి లభించక ప్రజలందరూ శ్వాసకోశ ఇబ్బందులు, వ్యాధులకు గురవుతారన్నారు. గాలి కాలుష్యం వల్ల మానవాళికే కాక జంతువులు పక్షులకు కూడా ఇబ్బందులు ఏర్పడుతున్నాయని కాబట్టి ప్రమాదకర రసాయనాలు వాడని హరిత టపాసులు కాల్చి కాలుష్య రహిత దీపావళి జరుపుకోవాలని పిలుపునిచ్చారు. పాఠశాల పర్యావరణ మిత్ర యూనిట్ గత 30 సంవత్సరముల నుండి పర్యావరణ పరిరక్షణకు అనేక కార్యక్రమాలు చేపట్టి జాతీయ, రాష్ట్ర, జిల్లా స్థాయిలో 60 వేల అవార్డులు పొందడం ఇద్దరు రాష్ట్రపతులు, ఐదుగురు కేంద్ర మంత్రులు, ఇద్దరు గవర్నర్లు, ఇద్దరు ముఖ్యమంత్రులచే అవార్డులు తీసుకున్న పాఠశాలగా గుర్తింపు పొందినది అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు దీపాలు వెలిగించి పూలతో పాఠశాలను అలంకరించి హరిత దీపావళి వేడుకలను ఘనంగా నిర్వహించుకోవడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ గూడూరు లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయులు జూపాక నాగరాజు, రాధా కుమారి అరుణ ,సిహెచ్ సంధ్య ,జీ సంధ్య సిహెచ్ సుచిత్ర , ప్రవళిక, సరిత సుధారాణి, భవాని , వెంకటేశ్వర్లు, ప్రవీణ్ విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే విజయవంతంగా నిర్వహించాలి



**రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి,**
**ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క**
**నవంబర్ 6 నుండి జరిగే సర్వే నిర్వహణ ఏర్పాట్లను కలెక్టర్లు పూర్తి చేయాలి**
**సర్వే షెడ్యూల్ పై విస్తృతంగా ప్రచారం నిర్వహించాలి**
**కుటుంబ సర్వే పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క**



వరంగల్ ప్రతినిధి అక్టోబర్29 మేజర్ న్యూస్(సూర్య): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే విజయవంతంగా నిర్వహించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి,ఆర్థిక,ఇంధన శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు.మంగళవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మధిర తహసిల్దార్ కార్యాలయం నుంచి కుటుంబ సర్వే పై రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి,ఇతర ఉన్నతాధికారులతో కలిసి జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణపై సమీక్షించి సర్వే కు అన్ని ఏర్పాట్లు చేసి ప్రణాళిక,సర్వే ఉద్దేశం,జిల్లా స్థాయిలో కలెక్టర్ లు తీసుకోవాల్సిన చర్యల పై ఉప ముఖ్యమంత్రి వివరించారు.

**ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ**

సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే (సామాజిక ,ఆర్థిక ,విద్య ,ఉపాధి, రాజకీయ,కుల సర్వే ) నిర్వహణ విధి విధానాలను క్యాబినెట్ సమావేశంలో చర్చించి ఆమోదించామని అన్నారు.ఈ సర్వేలో ప్రజల సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి రాజకీయ, కుల వివరాలను సేకరిస్తామని అన్నారు.సమగ్ర ఇంటింటి సర్వే ద్వార ఎస్సీ ఎస్టీ, బిసి ఇతర బలహీన వర్గాల అభ్యున్నతి కోసం తగిన ప్రణాళికలు తయారుకు ఈ సర్వే ఉపయోగిస్తమని అన్నారు. ఇంటింటి సర్వే కు అవసరమైన ఎన్యుమరేటర్లు, సూపర్ వైజర్ లను,గ్రామం మండల జిల్లా స్థాయిలో ప్రభుత్వ అధికారులను,సి.ఆర్.పీ,గెస్ట్ టీచర్ల సేవలు తీసుకొని శిక్షణ ఇవ్వాలి అన్నారు.150 కుటుంబాలకు ఒక ఎన్యుమరేటర్ ఉండేలా ఈబీ మ్యాప్ లను అప్ డేట్ చేయాలని,ఎన్యుమరేటర్ కు నిర్దిష్టమైన ఎన్యుమరేషన్ బ్లాక్ (ఈబీ) కేటాయించాలని,10 ఈబీ బ్లాక్ లకు డేటా సేకరణ పర్యవేక్షణకు సూపర్వైజర్ ఉండాలని,సూపర్ వైజర్ 10% ఇండ్లను ర్యాండం గా ఎంచుకొని డేటా వివరాలు తనఖీ చేయాలని ఉప ముఖ్యమంత్రి తెలిపారు.సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణకు అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వాలని, ఎన్యుమరేటర్ సూపర్వైజర్ లకు అవసరమైన శిక్షణ అందించాలని అన్నారు.సర్వే నిర్వహణకు అవసరమైన ఫారంలు, ముద్రణ,స్టేషనరీ ఏర్పాట్లు చేయాలన్నారు.నవంబర్ 6 నుంచి సర్వే ప్రారంభించాలని,సర్వే చేస్తున్న సమయంలో కుటుంబ సభ్యుల ఆధార్ కార్డు,రేషన్ కార్డు ధరణి పాస్ పుస్తకాలు కుటుంబం దగ్గర ఉంచుకునేలా ప్రచారం చేయాలని అన్నారు.సర్వే వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేసేందుకు డాటా ఎంట్రీ ఆపరేటర్లను గుర్తించాలని అన్నారు.ఎన్యుమరేషన్ సమయంలో కుటుంబం యజమానికి వారి వద్ద నుంచి సేకరించే సమాచారం గోప్యంగా ఉంచబడుతుందని,నింపిన షెడ్యూల్ ఫారం ను జాగ్రత్తగా భద్రపరచాలని,ఈ డేటా ఇతరులతో ఎట్టి పరిస్థితుల్లోనూ పంచుకోకూడదని తెలిపారు. రోజువారి సర్వే పూర్తి చేసిన జిల్లాల వారీగా ఏరోజుకారోజు సాయంత్రం 6 గంటలకు తెలియజేయాలని అన్నారు.

**రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**

సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణ చరిత్రలో నిలిచిపోయే ప్రక్రియ అవుతుందని అన్నారు. సర్వే నిర్వహణ పై శాసనసభ తీర్మానం ప్రవేశపెట్టి, క్యాబినెట్ లో ఆమోదం పొంది సంబంధిత ఉత్తర్వులు జారీ చేశామని అన్నారు.ప్రతి 150 కుటుంబాలకు ఒక ఎన్యుమరేటర్ సిద్ధం చేయాలని అన్నారు.సర్వే ప్రక్రియ పకడ్బందీగా అమలు చేయాలని అన్నారు.సూపర్వైజర్ లు సర్వే వివరాలు ఎప్పటికప్పుడు తనిఖీ చేస్తూ క్రాస్ చెక్ చేసుకోవాలని అన్నారు. సీఎస్ నుంచి క్షేత్రస్థాయి అధికారి వరకు సమన్వయంతో పని చేస్తూ ఏ తప్పులు లేకుండా సర్వే నిర్వహించాలని, దేశానికే రోల్ మోడల్ గా ఉండే విధంగా మన పని తీరు ఉండాలని అన్నారు.

**రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి**

సర్వే నిర్వహణ షెడ్యూల్ ప్రజలకు తెలిసేలా విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు.సర్వే పూర్తి చేసిన ఇంటికీ స్టిక్కర్ అంటించాలని అన్నారు.అలాగే దాన్యం కొనుగోలు పై పలు అంశాలను తెలిపారు.

**రాష్ట్ర ఎక్సైజ్ శాఖమంత్రి జూపల్లి కృష్ణారావు**

ఎన్యుమరేటర్ లతో ఇంటింటి సర్వే నిర్వహించడం ఎంత ముఖ్యమో,ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి డాటా ఎంట్రీ వివరాలను తప్పులు లేకుండా ఎంట్రీ చేయడం అంతే ముఖ్యమని అన్నారు.

**సీఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ**

జిల్లా యంత్రాంగం సమన్వయంతో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు.జిల్లా కలెక్టర్ ల బాధ్యతలు స్పష్టంగా తెలియజేసామని,ఏ ఒక్క ఇల్లు మిస్ కాకుండా ఇండ్ల జాబితా ప్రక్రియ పూర్తి చేయాలని,షెడ్యూల్ రూపకల్పన, స్టీకర్, అవసరమైన సామాగ్రి సేకరణ పూర్తి చేయాలని ఆదేశించారు.సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణకు అవసరమైన ఎన్యుమరేటర్లు, సూపర్ వైజర్, డేటా ఎంట్రీ ఆపరేటర్ నియామకం జరగాలని, వీరికి జిల్లా స్థాయిలో అవసరమైన శిక్షణ అందించాలని, ప్రజల వివరాలకు గొప్యం పాటించడంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల పై ఎన్యుమరేటర్లకు స్పష్టమైన ఆదేశాలు అందించాలని సీఎస్ సూచించారు.

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు సమగ్ర ఇంటింటి సర్వే ని పక్కాగా చేపట్టాలన్నారు.సర్వే కి వెళ్లే ఎన్యుమారేటర్ కి ఒక ఐడి కార్డు జారీ చేస్తామన్నారు. బుధవారం మండల స్థాయిలో ఎన్యుమారేటర్ లకు శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయాలన్నారు. ప్రభుత్వ నిర్దేశించే తుది ఫార్మాట్ కి అనుగుణంగా సర్వే లో వివరాలను సేకరించాలన్నారు.ఈ వీసీ లో అదనపు కలెక్టర్ సంధ్యారాణి,డి ఆర్ ఓ విజయలక్ష్మి,ఆర్డివో లు సత్యపాల్ రెడ్డి,జడ్పీ సీఈఓ రామిరెడ్డి,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వెంకటరమణ, వివిధ శాఖలకు చెందిన జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# బెట్టింగ్ యాప్లతో నష్టపోయి దొంగగా మారిన వ్యక్తి అరెస్టు

హనుమకొండ సూర్య ప్రతినిధి , అక్టోబర్ 29, మేజర్ న్యూస్: బెట్టింగ్ యాప్ల కారణంగా నష్టపోయి చివరికి చోరీలకు పాల్పడతున్న దొంగను సిసిఎస్, కెయూసి పోలీసులు సంయుక్తంగా కలిసి మంగళవారం అరెస్టు చేసారు. అరెస్టు చేసిన నిందితుడి నుండి పోలీసులు సూమారు 28లక్షల50వేల రూపాయల విలువగల 334గ్రాముల బంగారు, ఒక కిలో 640 గ్రాముల వెండి అభరణాలు, 13వేల రూపాయల నగదు, ఒక ద్వి చక్ర వాహనం,ఒక సెల్ఫోన్, చోరీలకు ఉపయోగించే సాధనాల పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. అరెస్టుకు సంబంధించి వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా వివరాలను వెల్లడిస్తూ వరంగల్ జిల్లా రాయపర్తికి చెందిన కొండపల్లి ధర్మరాజు ప్రస్తుతం హనుమకొండ సుబేదారి పోస్టల్ కాలనీలో నివాసం ఉంటున్నట్లు తెలిపారు. నిందితుడు ధర్మరాజు డిగ్రీ పూర్తి చేసి కొద్ది కాలం రాయపర్తి మండల కేంద్రంలో బిర్యానీ సెంటర్ నిర్వహించి నష్టపోవడంతో హనుమకొండ పోస్టల్ కాలనీలో విద్యార్థినంటూ కిరాయి ఇంటిలో మకాం మార్చాడు. నష్ట పోయిన డబ్బును తిరిగి పొందేందుకుగాను నిందితుడు వివిధ మార్గాల్లో వ్యక్తిగత రుణాలు తీసుకొని అన్లైన్ బెట్టింగ్ అడటం ద్వారా నిందితుడు నష్టపోయి, తీసుకున్న రుణాలకు వాయిదాలు చెల్లించలేక పూర్తిగా అప్పులయ్యాడు. దీనితో నిందితుడు తన అప్పులను తీర్చడంతో పాటు సులభం డబ్బు సంపాదించాలని కొని దొంగతనాల మార్గాన్ని ఎంచుకొని దొంగగా మారడని చెప్పారు ఇందు కోసం నిందితుడు చోరీలు చేసేందుకు సాధనాలను సమకూర్చుకొవడంతో పాటు, తన ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తూ పగటి సమయాల్లో తాళం వేసి వున్న ఇండ్లను గుర్తించి రాత్రి సమయాల్లో నిందితుడు తాళం వేసి ఉన్న ఇండ్లల్లో చోరీలకు పాల్పడేవాడని తెలిపారు. ఇదే రీతిలో నిందితుడు వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మొత్తం 17 చోరీలకు పాల్పడగా ఇందులో కెయూసి పోలీస్ స్టేషన్ పరిధిలో 8, హనుమకొండ, హసన్పర్తి పోలీస్ స్టేషన్ల పరిధిలో 2చొప్పున, అలాగే సుబేదారి ,సంగెం, ఘన్పూర్, పాలకుర్తి, దేవరుప్పుల పోలీస్ స్టేషన్ల పరిధిలో ఒకటి చోప్పున చోరీలకు పాల్పడినట్లు సిపి పేర్కొన్నారు. చోరీలపై అప్రమత్తమైన పోలీసులు సెంట్రల్ జోన్ డిసిపి షేక్ సలీమా పర్యవేక్షణలో ప్రత్యేక దర్యాప్తు బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దర్యాప్తులో భాగంగా పోలీసులు తమ వద్ద ఉన్న అధునిక టెక్నాలజీని వినియోగించుకోని నిందితుడుని గుర్తించడంతో పాటు అతనిపై నిఘా పెట్టినట్టు తెలిపారు. నిందితుడు మంగళవారం తాను చోరీ చేసిన చోరీ సోత్తు అమ్మేందుకు వాహనంపై కెయూసి వైపు వస్తునట్లుగా పోలీసులకు పక్కా సమాచారం రావడంతో సిసిఎస్, కెయూసి పోలీసులు సంయుక్తంగా కెయూ క్రాస్లో వాహన తనీఖీల్లో నిందితుడు పోలీసులకు పట్టు పడటంతో పోలీసుల విచారణ నిందితుడు పాల్పడిన నేరాలను అంగీకరించగా, నిందితుడి నుండి పోలీసులు చోరీ సోత్తును స్వాధీనం చేసుకున్నారని తెలిపారు. నిందితుడిని పట్టుకొని దొంగ సొత్తు ను రికవరీ చేయడంలో ప్రతిభ కనబరిచిన సెంట్రల్ జోన్ డిసిపి సలీమా, అదనపు డిసిపి రవి, క్రైమ్ ఎసిపి భోజ రాజు, హన్మకొండ ఎసిపి దేవేందర్ రెడ్డి, సిసిఎస్ ఇన్స్పెక్టర్లు బాలాజీ వరప్రసాద్, రఘు, శివకుమార్, కేయూసీ ఇన్స్పెక్టర్ రవి కుమార్,ఎఎఓ సల్మాన్ పాషా, సిసిఎస్ఎ.ఎస్.ఐ శివకుమార్ హెడ్కానిస్టేబుళ్లు నజీం ఆహ్మద్ జంపయ్య, కానిస్టేబుళ్లు చంద్రశేకర్, మధుకర్, రాములు, వెంకన్న, కెయూసి,క్రైమ్ టీం లను వరంగల్ పొలిసు కమీషనర్ అభినందించారు.




# ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరగాలి

## రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలి

## కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



జనగాం అర్బన్ అక్టోబర్ 29 మేజర్ న్యూస్ (సూర్య): ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరగాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. జనగాం మండలం శామీర్ పెట్ ,వడ్లకొండలో ఏర్పాటు చేసిన ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను మంగళవారం కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి కొనుగోలు కేంద్రాలలో టార్పాలిన్, ధాన్యం కొనుగోలుకు కావలిసిన పరికరాలను,గోనె సంచులను అధికారులు అందుబాటులో పెట్టుకోవాలన్నారు. నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ ధాన్యం తూకంలో పారదర్శకంగా ఉండాలని, రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు.కేంద్రాలకి ధాన్యం తెచ్చే ప్రతీ రైతుకి టోకెన్ లను జారీ చేయాలనీ,టోకెన్ల ప్రకారమే కొనుగోలు జరగాలన్నారు.కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంట వెంటనే రైస్ మిల్లులకి తరలించాలన్నారు. ప్రతి కేంద్రంలో రైతులకు కావలిసిన తాగునీరు, నీడ లాంటి కనీస మౌలిక వసతులను ఏర్పాటు చేయాలన్నారు.కొనుగోలుకు సంబందించిన రికార్డులను,ఆన్లైన్ లో చేసే ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు.ధాన్యం తీసుకొచ్చిన రైతులతో కలెక్టర్ మాట్లాడి కొనుగోలు ప్రక్రియలో ఇబ్బందులు ఏమైనా ఎదుర్కొంటున్నారా అని అడిగి తెలుసుకున్నారు.కార్యక్రమంలో సివిల్ సప్లై అధికారులు, మార్కెటింగ్ అధికారులు పాల్గొన్నారు.



# సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే

# విజయవంతంగా నిర్వహించాలి

**నవంబర్ 6 నుంచి ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణ**

**సర్వే షెడ్యూల్ పై విస్తృతంగా ప్రచారం నిర్వహించాలి**

**సర్వేతో లక్షల మంది జీవితాల్లో మార్పు**



జనగామ అర్బన్, అక్టోబర్ 29, మేజర్ న్యూస్ (సూర్య): రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే విజయవంతంగా నిర్వహించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు.మంగళవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు మధిర తహసిల్దార్ కార్యాలయం నుంచి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పై రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి, ఇతర ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పై సమీక్షించారు.సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణకు తయారు చేసిన ప్రణాళిక, సర్వే ఉద్దేశం, జిల్లా స్థాయిలో కలెక్టర్ లు తీసుకోవాల్సిన చర్యలు మొదలగు అంశాలను ఉప ముఖ్యమంత్రి వివరించారు.ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే (సామాజిక ,ఆర్థిక ,విద్య ,ఉపాధి, రాజకీయ, కుల సర్వే ) నిర్వహణ విధి విధానాలను క్యాబినెట్ సమావేశంలో చర్చించి ఆమోదించామని అన్నారు.ఈ సర్వేలో ప్రజల సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి రాజకీయ, కుల వివరాలను సేకరిస్తామని అన్నారు. ప్రజా ప్రభుత్వం చేపట్టే సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే లక్షల మంది జీవితాల్లో మార్పు తీసుకుని వస్తుందని, అధికారులు వివరాలను సేకరించే క్రమంలో జాగ్రత్తలు పాటించాలని అన్నారు. 150 కుటుంబాలకు ఒక ఎన్యుమరేటర్ ఉండేలా ఈబీ మ్యాప్ లను అప్ డేట్ చేయాలని, ఎన్యుమరేటర్ కు నిర్దిష్టమైన ఎన్యుమరేషన్ బ్లాక్ (ఈబీ) కేటాయించాలని, 10 ఈబీ బ్లాక్ లకు డేటా సేకరణ పర్యవేక్షణకు సూపర్వైజర్ ఉండాలని, సూపర్ వైజర్ 10% ఇండ్లను ర్యాండం గా ఎంచుకొని డేటా వివరాలు తనకి చేయాలని ఉప ముఖ్యమంత్రి తెలిపారు.సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణకు ప్రతి మండలానికి ఒక జిల్లా స్థాయి అధికారులు నోడల్ అధికారిగా నియమించాలని, ఇలాంటి పెద్ద స్థాయి సర్వేలలో గత అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వాలని, ఎన్యుమరేటర్ సూపర్వైజర్ లకు అవసరమైన శిక్షణ అందించాలని అన్నారు.సర్వే నిర్వహణకు అవసరమైన ఫారంలు మార్గదర్శకాలు ముద్రణ స్టేషనరీ ఏర్పాట్లు చేయాలని, ఇండ్ల జాబితా చేపట్టాలని అన్నారు.సర్వే షెడ్యూల్ వివరాలు ప్రజలకు చేరేలా విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని, నవంబర్ 6 నుంచి సర్వే ప్రారంభించాలని, సర్వే చేస్తున్న సమయంలో కుటుంబ సభ్యుల ఆధార్ కార్డు, రేషన్ కార్డు ధరణి పాస్ పుస్తకాలు కుటుంబం దగ్గర ఉంచుకునేలా విరుద్ధంగా ప్రచారం చేయాలని అన్నారు. సర్వే వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేసేందుకు డాటా ఎంట్రీ ఆపరేటర్లను గుర్తించాలని అన్నారు. ప్రతి 150 కుటుంబాలకు ఒక ఎన్యుమరేటర్ సిద్ధం చేయాలని అన్నారు. సర్వే ప్రక్రియ పకడ్బందీగా అమలు చేయాలని అన్నారు. జిల్లా కలెక్టర్ ల బాధ్యతలు స్పష్టంగా తెలియజేసామని,ఏ ఇండ్లు మిస్ కాకుండా ఇండ్ల జాబితా ప్రక్రియ పూర్తి చేయాలని, షెడ్యూల్ రూపకల్పన, స్టిక్కర్,అవసరమైన సామాగ్రి సేకరణ పూర్తి చేయాలని ఆదేశించారు.సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణకు అవసరమైన ఎన్యుమరేటర్లు, సూపర్ వైజర్, డేటా ఎంట్రీ ఆపరేటర్ నియామకం జరగాలని, వీరికి జిల్లా స్థాయిలో అవసరమైన శిక్షణ అందించాలని, ప్రజల వివరాలకు గొప్యం పాటించడంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల పై ఎన్యుమరేటర్లకు స్పష్టమైన ఆదేశాలు అందించాలని సీఎస్ సూచించారు.వీసీ అనంతరం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు సమగ్ర ఇంటింటి సర్వే ని పక్కాగా చేపట్టాలన్నారు.సర్వే కి వెళ్లే ఎన్యుమారేటర్ కి ఒక ఐడి కార్డు జారీ చేస్తామన్నారు.రేపు మండల స్థాయిలో ఎన్యుమారేటర్ లకు శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయాలన్నారు. ప్రభుత్వ నిర్దేశించే ఫైనల్ ఫార్మాట్ కి అనుగుణంగా సర్వే లో వివరాలను సేకరించాలన్నారు.ఈ వీసీ లో అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, ఆర్డీవో లు, వివిధ శాఖలకు చెందిన జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.



## ఖచ్చితత్వంతో పశుగణన నమోదు చేపట్టాలి

**పశు గణనకు ప్రజలు సహకరించాలి**

**అఖిల భారత పశుగణన పోస్టర్ ఆవిష్కరించిన కలెక్టర్ దివాకర టిఎస్**



ములుగు, సూర్యప్రతినిధి అక్టోబర్ 29 (మేజర్ న్యూస్): జిల్లాలో అత్యంత ఖచ్చితత్వంతో పశు గణాంకాల నమోదు చేపట్టాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్. అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ ఛాంబర్లో పశు గణన వాల్పోస్టర్ ను జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్., అదనపు కలెక్టర్ రెవిన్యూ సి.హెచ్. మహేందర్ జి, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి కె. కొమురయ్య తొ కలసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఈనెల 29 నుండి నాలుగు నెలల పాటు (29 ఫిబ్రవరి 2025 వరకు) 21వ జాతీయ పశు గణన ప్రక్రియ చేపట్టడం జరుగుతున్నదని, ఇందుకోసం. జిల్లాలో 28 మంది పశుగణనకర్తలు, 9 మంది పర్యవేక్షకులను నియమించినట్లు తెలిపారు. జిల్లాలోని 9 మండలాలు 336 రెవెన్యూ గ్రామాల్లో పశు గణన జరుగుతుందన్నారు. జిల్లాలోని 99459 మంది కుటుంబాలను సర్వేచేసి గేదెలు, ఆవులు, కోళ్లు, గొర్రెలు, మేకలు ఇలా 16 రకాల పశువులు, జీవాల సంఖ్యను లెక్కించి, యాప్లో నమోదు చేయనున్నట్లు వివరించారు. పశు గణన ఆధారంగా నిధులతో పాటు వ్యాధినిరోధక టీకాలు, నట్టల వ్యాధి నివారణ మందులు వంటివి సరఫరా అవుతాయని ఈ నేపథ్యంలో ప్రజలు, రైతులు గణనకర్తలకు సహకరిస్తూ కచ్చితమైన వివరాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నోడల్ అధికారి డాక్టర్ నరసింహ, డాక్టర్ బీ.నవత, పశు వైద్యాధికారులు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా కలెక్టర్‌ను కలిసిన డిఆర్ఓ

**వరంగల్ డిఆర్ఓ గా విజయలక్ష్మి నియామకం**

వరంగల్ ప్రతినిధి అక్టోబర్29 మేజర్ న్యూస్(సూర్య): వరంగల్ జిల్లా రెవెన్యూ అధికారి గా నియమితులైన విజయలక్ష్మి మంగళవారం వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ను కలెక్టరేట్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భం గా కలెక్టర్ ఆమెకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఇంతకు ముందు జిడబ్ల్యూఎంసీలో కార్యదర్శి గా విధులు నిర్వర్తించిన విజయలక్ష్మిను వరంగల్ ఆర్ డి ఓ గా బదిలీ పై నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది.



## ఎమ్మెల్యే దొంతి ని కలిసిన నూతన ఆర్డీవో ఉమారాణి

నర్సంపేట అక్టోబర్ 29 మేజర్ న్యూస్ (సూర్య):పట్టణంలోని స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ని నూతన ఆర్డీవో గా వచ్చిన ఉమారాణి మంగళవారం మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు.నియోజకవర్గ సమస్యలపై రెవెన్యూ అధికారులతో కలిసి పలు శాఖలపై ఎమ్మెల్యేతో చర్చించారు.

## నాయి బ్రాహ్మణ సంఘం ఉప్పుగల్ గ్రామ కమిటీ ఎన్నిక



జఫర్ గడ్, అక్టోబర్ 29 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని ఉప్పుగల్ నాయి బ్రాహ్మణ సంఘం నూతన కమిటీని మంగళవారం శ్రీ వేల్పుగొండ లక్ష్మీనరసింహస్వామి జఫర్గడ్ మండలం నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ అధ్యక్షుడిగా తిప్పారపు యోగేశ్వర్ , ఉపాధ్యక్షుడిగా కొలిపాక కీషన్, ప్రధాన కార్యదర్శిగా కుంబోజి మహాదేవ్, కోశాధికారి కొలిపాక రాజు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు మండల అధ్యక్షులు శ్రీరాముల నవీన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి సింగారపు యాకయ్య , సభ్యులు సింగారపు రమేష్, కోత్వాల్ కుమార్, సింగారపు శ్యామ్, కార్యవర్గ సభ్యులు సింగారపు సతీష్,దావతుల స్వామి తిప్పారపు శివప్రసాద్ తదిదారులు పాల్గొన్నారు

## బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే గండ్ర



శాయంపేట,అక్టోబర్ 29,( సూర్య న్యూస్) : మండలంలోని పెద్దకోడపాక గ్రామానికి చెందిన రిటైర్డ్ హెడ్మాస్టర్ పెంచల ఆగయ్య రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా మంగళవారం భూపాలపల్లి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి సందర్శించి ఆగయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆగయ్య కుటుంబాన్ని పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.మరియు ఇదే గ్రామానికి చెందిన కడవెండి వీరన్న గుండెపోటుతో మృతి చెందిన విషయం తెలుసుకుని ఆయన పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కోకిల రవి కిరణ్ కాలికి శస్త్ర చికిత్స కాగా వారి ఇంటికి వెళ్లి పరామర్శించి ధైర్యాన్ని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పిఎసిఎస్ వైస్ చైర్మన్ దూదిపాల తిరుపతిరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు మోహన్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక ఆర్థిక సర్వేలు విజయవంతం చేయాలి

### ఎన్యుమరేటర్లు ఖచ్చితమైన శిక్షణ పొందాలి

### కలెక్టర్ రాహుల్ శర్మ

భూపాలపల్లి సూర్య ప్రతినిధి అక్టోబర్ 29 మేజర్ న్యూస్: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక, ఆర్థిక సర్వే ప్రక్రియను విజయవంతం చేయాలని సమగ్రంగా ఇంటింటి సర్వేను నిర్వహించడానికి ఎన్యుమరేటర్లు ఖచ్చితమైన శిక్షణను పొందాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.



మంగళవారం ఐడిఓసి కార్యాలయ సమావేశపు హాలులో సామాజిక ఆర్థిక సర్వే నిర్వహణలో సూపర్ వైజర్లు, నోడల్ అధికారులకు నిర్వహించిన శిక్షణా కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సర్వే నిర్వహణపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నవంబర్. మొదటి వారంలో ప్రభుత్వం సామాజిక ఆర్థిక సర్వే చేపట్టబోతున్న సందర్భంగా సర్వేలో పాల్గొనే ఎన్యుమరేటర్లు శిక్షణ పొంది నిష్ణాతులు కావాలని తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా కుటుంబాల సమగ్ర సమాచార సేకరణ చేపట్టాలని సూచించారు. సమగ్ర సర్వే ద్వారాప్రభుత్వ పథకాలు చిట్టచివరి పేదవారికి చేరేందుకు దోహదపడతాయని పేర్కొన్నారు. ప్రతి కుటుంబం సామాజిక, ఆర్థిక, రాజకీయ, కులాల వారిగా సర్వేలో వివరాలు నమోదులు చేయాలని తెలిపారు. నిర్వహణకు పదిమంది ఎన్యూమరేటర్లను పర్యవేక్షణ చేసేందుకు ఒక సూపర్ వైజర్ ను నియమించడం జరిగిందని అన్నారు. సర్వే నిర్వహణలో మండల ప్రత్యేక అధికారి మండల నోడల్ అధికారిగా వ్యవహరిస్తారని పేర్కొన్నారు. గ్రామంలోని 150 కుటుంబాలకు ఒక ఎన్యూమరేటర్ ను నియమించనున్నట్లు తెలిపారు. ఇంటి నెంబరు ఆధారంగా సర్వే ఉంటుందని, శివారు గ్రామాలు ఉంటే ప్రత్యేకంగా నెంబరు కేటాయించాలని తెలిపారు. సర్వేపై ప్రభుత్వం త్వరలోనే ఫారాలను ప్రకటిస్తుందని తెలిపారు. ప్రతి మండలానికి ప్రత్యేక అధికారులు, నోడల్ అధికారిగా అంటారని తెలిపారు. ఎంపీడీవోలు ప్రతి రోజు సాయంత్రం 6 గంటలకు రిపోర్టు ఇవ్వాలని



సూచించారు. సర్వే అనంతరం వివరాలను డేటా ఎంట్రీ చేసేందుకు డేటా ఎంట్రీ ఆపరేటర్లును ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. ఈ అవగాహన కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డిపిఓ నారాయణరావు, సిపిఓ బాబూరావు, సంక్షేమ అధికారి చిన్నయ్య, ఆర్డీవో మంగిలాల్, తహసిల్దారులు, ఎంపీడీవోలు, ఎంపీవోలు తదితరులు పాల్గొన్నారు.



## ఐలోని మల్లన్న ఆలయం నందు

## నందీశ్వరునికి ప్రత్యేక పూజలు



అయినవోలు మేజర్ న్యూస్ సూర్య అక్టోబర్( 29): హనుమకొండ జిల్లా అయినవోలు మండల కేంద్రంలోని ప్రసిద్ధిగాంచిన కాకతీయ కాలంనాటి కొలువై ఉన్న శైవ క్షేత్రం శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి దేవస్థానం నందు బహుళ త్రయోదశిని పురస్కరించుకొని ప్రదోషకాలంలో శ్రీ నందీశ్వర స్వామి వారికి అభిషేకం చేయటం జరిగినది. ఈ కార్యక్రమంలో దేవాలయ ముఖ్య అర్చకులు పాతర్లపాటి శ్రీనివాస్,అయినవోలు మధుకర్ శర్మ వేద పారాయణ దారు గట్టు పురుషోత్తం శర్మ ,అర్చకులు నందనం మధు శర్మ, నందనం భాను ప్రసాద్ శర్మ,దేవేందర్, సాయిరామ్ శర్మ,సిబ్బంది భక్తులు పాల్గొన్నారని దేవాలయ కార్యనిర్వహణాధికారి అద్దంకి నాగేశ్వర్ రావు తెలిపారు. ఈ నందీశ్వర అభిషేకంలో పాల్గొనడం వలన జాతక దోషాలు తొలగిపోతాయి, గ్రహ దోషాలు తొలగిపోతాయి, సంతానం కలుగును వివాహ దోషాలు తొలగిపోతాయని భక్తుల విశ్వసంతో ఇట్టి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది,

## వడదెబ్బతో ఒక్కరు మృతి

తాడ్వాయి అక్టోబర్ 29మేజర్ న్యూస్ సూర్య : వడదెబ్బ తగిలి యువరైతు చందా లక్ష్మినారాయణ మృతి చెందిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. గ్రామస్తుల కథనం ప్రకారం తాడ్వాయి మండలం భయ్యాక్కపేట గ్రామానికి చెందిన లక్ష్మి నారాయణ తన వరి పొలానికి పిచికారీ చేస్తుండగా ఒక్కసారి కింద పడిపోవడంతో పక్కన ఉన్న రైతులు చూసి అస్పత్రికి తరలిస్తుండగా మృతి చెందినట్లు తెలిపారు. మృతి నికి భార్య రాఘంద్రమ్మ ఉన్నారు. అకస్మతుగా లక్ష్మి నారాయణ మృతి చెందడం తో భయక్కపేటలో విషాదచాయాలు అలుముకున్నాయి. మృతి చెందిన లక్ష్మి నారాయణ కుటుంబాన్ని ప్రభుత్వంఅన్ని విధాలా ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే

# విజయవంతంగా నిర్వహించాలి

### రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క

### నవంబర్ 6 నుంచి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణ

### సర్వే షెడ్యూల్ పై విస్తృతంగా ప్రచారం నిర్వహించాలి

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఆక్టోబర్29,మేజర్ న్యూస్ (సూర్య): రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే విజయవంతంగా నిర్వహించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు. మంగళవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు మధిర తహసిల్దార్ కార్యాలయం నుంచి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పై రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి, ఇతర ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పై సమీక్షించారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణకు తయారు చేసిన ప్రణాళిక, సర్వే ఉద్దేశం, జిల్లా స్థాయిలో కలెక్టర్ లు తీసుకోవాల్సిన చర్యలు మొదలగు అంశాలను ఉప ముఖ్యమంత్రి వివరించారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ,ఈ సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే (సామాజిక ,ఆర్థిక ,విద్య ,ఉపాధి, రాజకీయ, కుల సర్వే ) నిర్వహణ విధి విధానాలను క్యాబినెట్ సమావేశంలో చర్చించి ఆమోదించామని అన్నారు.ఈ సర్వేలో ప్రజల సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి రాజకీయ, కుల వివరాలను సేకరిస్తామని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఉన్నతమైన ఆలోచనతో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే చేపడుతుందని, తీసి ఎస్సీ ఎస్టీ ఇతర బలహీన వర్గాల అభ్యున్నతి కోసం వివిధ సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ అవకాశాల వారికి మెరుగుపరచడానికి తగిన ప్రణాళికలు తయారు చేసేందుకు ఈ సర్వే ఉపయోగిస్తామని ఉప ముఖ్య మంత్రి అన్నారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణకు అవసరమైన ఎన్యుమరేటర్లు, సూపర్ వైజర్ లను గుర్తించి వారికి అవసరమైన శిక్షణ అందించాలని, గ్రామం మండల జిల్లా సాయి ప్రభుత్వ అధికారులను ఎంపిక చేయాలని, సి.ఆర్.పీ, గెస్ట్ టీచర్ల సేవలు తీసుకోవచ్చని అన్నారు. 150 కుటుంబాలకు ఒక ఎన్యుమరేటర్ ఉండేలా ఈబీ మ్యాప్ లను అప్ డేట్ చేయాలని, ఎన్యుమరేటర్ కు నిర్దిష్టమైన ఎన్యుమరేషన్ బ్లాక్ (ఈబీ) కేటాయించాలని, 10






ఈబీ బ్లాక్ లకు డేటా సేకరణ పర్యవేక్షణకు సూపర్వైజర్ ఉండాలని, సూపర్ వైజర్ 10% ఇండ్లను ర్యాండం గా ఎంచుకొని డేటా వివరాలు తనకి చేయాలని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. సర్వే నిర్వహణకు అవసరమైన ఫారంలు మార్గదర్శకాలు ముద్రణ స్టేషనరీ ఏర్పాట్లు చేయాలని, ఇండ్ల జాబితా చేపట్టాలని అన్నారు.సర్వే షెడ్యూల్ వివరాలు ప్రజలకు చేరేలా విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని, నవంబర్ 6 నుంచి సర్వే ప్రారంభించాలని, సర్వే చేస్తున్న సమయంలో కుటుంబ సభ్యుల ఆధార్ కార్డు, రేషన్ కార్డు ధరణి పాస్ పుస్తకాలు కుటుంబం దగ్గర ఉంచుకునేలా విరుద్ధంగా ప్రచారం చేయాలని అన్నారు. సర్వే వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేసేందుకు డాటా ఎంట్రీ ఆపరేటర్లను గుర్తించాలని అన్నారు.ఎన్యుమరేషన్ సమయంలో కుటుంబం యజమానికి వారి వద్ద నుంచి సేకరించే సమాచారం గోప్యంగా ఉంచబడుతుందని తెలియజేయాలని, నింపిన షెడ్యూల్ ఫారం లోని జాగ్రత్తగా భద్రపరచాలని, ఈ డేటా ఇతరులతో ఎట్టి పరిస్థితుల్లోనూ పంచుకోకూడదని తెలిపారు. జిల్లా కలెక్టర్ ల బాధ్యతలు స్పష్టంగా తెలియజేసామని, ఏ ఇండ్లు మిస్ కాకుండా ఇండ్ల జాబితా ప్రక్రియ పూర్తి చేయాలని, షెడ్యూల్ రూపకల్పన, స్టీకర్, అవసరమైన సామాగ్రి సేకరణ పూర్తి చేయాలని ఆదేశించారు.సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణకు అవసరమైన ఎన్యుమరేటర్లు, సూపర్ వైజర్, డేటా ఎంట్రీ ఆపరేటర్ నియామకం జరగాలని, వీరికి జిల్లా స్థాయిలో అవసరమైన శిక్షణ అందించాలని, ప్రజల వివరాలకు గోపిక పాటించడంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల పై ఎన్యుమరేటర్లకు స్పష్టమైన ఆదేశాలు అందించాలని సీఎస్ సూచించారు.సిద్దిపేట నుంచి పాల్గొన్న రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణ చరిత్రలో నిలిచిపోయే ప్రక్రియ అవుతుందని అన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, రెవెన్యూ డేవిడ్, జడ్పీ సీఈవో పురుషోత్తం,జడ్పీ నర్మద, సిపిఓ సుబ్బారావు, బిసి వెల్ఫేర్ ఆఫీసర్ నరసింహస్వామి, డిపిఓ హరిప్రసాద్, డిసిఓ వెంకటేశ్వర్లు,డిఎఓ విజయ నిర్మల, డిహెచ్ఓ మరియన్న, ఆర్ అండ్ బీ ఈఈ భీమ్లానాయక్, డిఎం సివిల్ సప్లై కృష్ణవేణి, పురపాలక సంఘాల కమిషనర్లు, శాంత కుమార్,రవీందర్, వేంకటస్వామి, నరేష్ రెడ్డి, మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి శ్రీనివాస్, మేప్మా పిడి , ఎంపీడిఓలు, తదితరులు పాల్గొన్నారు.

## అనుమతి లేకుండా బాణాసంచాలు విక్రయిస్తే కఠిన చర్యలు

### ఎస్ఐ బానోత్ రామ్ చరణ్

జఫర్ గడ్, అక్టోబర్ 29 మేజర్ న్యూస్ సూర్య: దీపావళి పండుగను పురస్కరించుకొని అనుమతులు లేకుండా దుకాణదారులు వాన సంచాలు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై భానోత్ రామ్ చరణ్ హెచ్చరించారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ దీపావళి పండుగను పురస్కరించుకొని ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకొని దుకాణదారులు చట్టంలో పేర్కొన్న అన్ని అనుమతులు తీసుకొని బాణా సంచాల విక్రయించాలని ఆయన సూచించారు ఎలాంటి అనుమతులు లేకుండా విక్రయిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## మృతుని కుటుంబానికి పరామర్శ



రేగొండ , అక్టోబర్29(మేజర్ న్యూస్ సూర్య): మండలంలోని జగ్గయ్యపేట గ్రామానికి చెందిన ఒక వ్యక్తి మృతి చెందగా ఆయన కుటుంబాన్ని మంగళ వారం బిజెపి జిల్లా అధ్యక్షులు నిశిధర్ రెడ్డి పరామర్శించారు. గ్రామానికి చెందిన లకిడే రాములు సోమవారం అనారోగ్యంతో మృతి చెందగా ఆయన పార్థివ దేహానికి బిజెపి జిల్లా అధ్యక్షుడు పూలమాలవేసి నివాళులర్పించారు. ఆయన కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. ఆయన వెంట బిజెపి మండల ప్రధాన కార్యదర్శి పెండ్యాల రాజు, భూత్ అధ్యక్షులు లకిడే రాజు, బీజేవైఎం నాయకులు వాకిటి రాజు, నాయకులు ముడుపు విజేంద్రరెడ్డి, పకిడే రాకేష్, వరి కోలా కార్తీక్, రాంబాబు, రాజు తదితరులు ఉన్నారు.

## రేగొండ పోలీస్ స్టేషన్ లో ఓపెన్ హౌస్



రేగొండ, అక్టోబర్ 29(మేజర్ న్యూస్ సూర్య): అమరవీరుల సంస్మరణ దినోత్సవాల్లో భాగంగా స్థానిక పోలీస్ స్టేషన్ లో పోలీసు ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎస్సై సందీప్ కుమార్ పాఠశాల విద్యార్థులకు, చిన్నారులకు ఆయుధాల పై పలు విషయాలు తెలియజేశారు. పోలీస్ స్టేషన్ విధులు, పోలీస్ ల బాధ్యతలు, డయల్ 100, ఆయుధాల వాడకం వంటి తదితర అంశాలను వివరించారు. ఆయుధాలు ఏకే 47, గన్, మెటల్ డిటెక్టర్ ఎలా వాడుతారో తెలిపారు. కార్యక్రమంలో రెండవ ఎస్సై ఈశ్వరయ్య, ఏఎస్ఐ ప్రభాకర్, పోలీస్ సిబ్బంది తాళ్లపల్లి లింగమూర్తి, ప్రవీణ్, శ్రీశైలం, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్ పనితీరుపై విద్యార్థులకు అవగాహన

### ప్రతి విద్యార్థి ఓపెన్ హౌస్ పై అవగాహన ఉండాలి
### పోలీసు అమరుల త్యాగాల మరువద్దు: డిఎస్పి రామ్మోహన్ రెడ్డి

కాటారం, అక్టోబర్ 29, మేజర్ సూర్య న్యూస్: ఓపెన్ హౌస్ కార్యక్రమం విద్యార్థిని, విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందని, ప్రతి విద్యార్థి ఓపెన్ హౌస్ పై అవగాహన కలిగి ఉండాలని కాటారం డిఎస్పి రామ్మోహన్ రెడ్డి అన్నారు. మంగళవారం కాటారం పోలీస్ స్టేషన్లో పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం పురస్కరించుకొని సీఐ నాగార్జున రావు అధ్యక్షతన ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామ్మోహన్ రెడ్డి





మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ లో కార్యకలాపాలు పనితీరుపై ప్రతి విద్యార్థి అవగాహన కలిగి ఉండాలని, పోలీస్ స్టేషన్ లో వాడే ఆయుధాల గురించి తెలియజేశారు. విద్యార్థులు కూడా చాలా ఆసక్తికరంగా పరిశీలించారు. విద్యార్థులు కూడా తుపాకులను తాకి అనుభూతిని పొందారు. పోలీసులు అంటే ఏమిటి, ఆర్మీ అంటే ఏమిటి, సమాజంలో ఎవరి పాత్ర ఏమిటి అనే విషయం గురించి వివరించారు. దేశం పట్ల విద్యార్థులు బాధ్యత కలిగి ఉండాలని తెలియజేశారు. దేశ సేవ చేయడంలో దేశాన్ని కాపాడడంలో మీ వంతు బాధ్యత కలిగి ఉండాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ అభినవ్, వివిధ పాఠశాలల సిబ్బంది, పాల్గొన్నారు.

# బిజెపి బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలి

### బిజెపి జిల్లా అధ్యక్షులు ఏడు నూతుల నిశిధర్ రెడ్డి

టేకుమట్ల అక్టోబర్ 29 మేజర్ న్యూస్ సూర్య : భారతీయ జనతా పార్టీ గ్రామీణ స్థాయిలో బలోపేతం చేయడానికి కార్యకర్తలు అందరూ సైనికుల్లా పనిచేయాలని భారతీయ జనతా పార్టీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు వీడు నూతుల నిశీధర్ రెడ్డి మంగళవారం అన్నారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు దేశెట్టి గోపాల్ ఏర్పాటుచేసిన సభ్యత్వ నమోదు కార్యక్రమ సమావేశానికి భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు ఏడు నూతుల నిశిధర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా గ్రామీణ ప్రాంతాలలో భారతీయ జనతా పార్టీకి అత్యధిక సభ్యత్వ నమోదు చేయించాలని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలోసర్పంచులు ఎంపీటీసీలను అత్యధికంగా గెలిపించుకోవడం కోసం కృషిచేయాలని, సభ్యత్యా నమోదు కార్యక్రమం అత్యధికంగా చేసి టేకుమట్ల మండలాన్ని జయశంకర్ భుపాలపల్లి జిల్లాలోనే మొదటి స్థానంలో ఉండేట్లు భారతీయ జనతా పార్టీ నాయకులు కృషి చేయాలని



ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి గుర్రపు నాగరాజు, జిల్లా నాయకులు కూర సురేందర్ రెడ్డి, సభ్యత్వ నమోదు మండల ఇన్చార్జి దుద్యాల రామచంద్రరావు, మండల నాయకులు రామారావు, జక్కుల కుమార్, మధు,సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# మిరపలో సస్యరక్షణ చర్యలు సమయాణానికి పాటిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చు

### వ్యవసాయ విస్తరణ అధికారి వినయ్ కుమార్

నర్సింహులపేట అక్టోబర్ 29 సూర్యా మేజర్ న్యూస్. మిరపలో సస్యరక్షణ చర్యలు సమయానికి పాటిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చు వ్యవసాయ విస్తరణ అధికారి వినయ్ కుమార్. మండలంలోని కౌసల్య దేవి పల్లి గ్రామానికి చెందిన ఎడ్ల వెంకటరెడ్డి మిరప తోటలను పరిశీలించటం జరిగింది, అనంతరం ఆయన మాట్లాడుతూ మిరపలో సమయానికి సస్య రక్షణ చెర్యలు తీసుకోవాలి, ముందుగా మిరపలో వీలు ఉన్నంత వరకు పై పాటు చేసుకోవాలి, దీని వలన భూమిలో వున్న వేరు కదలటం వలన గాలి, నీరు, పోషకాలు తీసుకొని మిరప వేపుగా పెరుగుతుంది, మరియు భూమి ఆరటం వలన వేరు కుళ్ళడు, కాండం కుళ్ళడు రాకుండా ఉంటుంది, మిరప లో పై పాటు చేసుకోవటం వలన మంచి ఉపయోగం ఉంటుంది.1) ఎరువులు మొతాదు కి మించి వెయ్యవద్దు, అధిక ఎరువులు వేస్తె తెల్లదోమ, పచ్చదోమ అధికంగా కనిపిస్తుంది, దీని వలన దిగుబడులలో ప్రభావం చూపిస్తుంది 3) మీరపలో వాతావరణం నల్ల తామర పురుగు రావటానికి అనుకూలంగా వుంది, అదే విందంగా తెల్ల దోమ కూడా కనిపిస్తుంది, వీటి నివారణకు ముందుగా పురుగు మందులు కంటే సస్య రక్షణ చెర్యలు



తీసుకోవాలి, ముందుగా తెల్ల దోమ నివారణకు పసుపు జిగురు అట్టాలు ఎకరాకు ఒక 50, మిరప చేలో మొక్క కంటే ఒక అడుగు ఎత్తులో పెట్టుకోవాలి, తెల్ల దోమ పసుపు జిగురు అట్టాలకు అక్కర్శించ బడి దానికి అత్తుకొని చనిపోతాయి, అదే విదంగా నీలి బ్లు రంగు జిగురు అట్టాలు పెట్టుకుంటే నల్ల తామర పురుగు మీ మిరప చేలోకి వస్తే నీలి బ్లు రంగు జిగురు అట్టాలకు అతక్కొని చనిపోతాయి, కావునా మీరప వేసిన ప్రతి రైతు పసుపు 50,, నీలి రంగు 50, జిగురు అట్టలు ఒక ఎకరాకు పెట్టుకోవాలి, ఇలా కాకుండా తెల్ల దోమ నల్ల తామర పురుగు ఉధృతి ఎక్కువ ఉంటే వేప నూనె 1500 పామ్ అయితే 5 ఎమ్మెల్ ఒక లీటర్ కు, మరియు 10000 టీపీఎం అయితే 2 ఎమ్మెల్ ఒక లీటర్ కు కలిపి పిచకారి చేయటం వలన తెల్ల దోమ, నల్ల తామర పురుగు మొదటి దశలోనే అదుపులో పెట్టుకోవటం వలన మంచి దిగుబడులు సాదించవచ్చు.4) మిరపకు రెండు మూడు మందులు కలిపి పిచకారి చేయవద్దు, ఆలా చేయటం వలన ఒక మందు పని తనం సగం తగ్గుతుంది , మరియు ఇంకోక మందు పని చేయదు , కావునా రెండు మందులు కలిపి పిచకారి చేయవద్దు 5) మిరపకు బయో మందులు అస్సలు కొట్టవద్దు, వాటిలో హార్మన్స్ అనగా జిబ్బరిలిక్ ఆమ్లం, ఆక్సిన్ లు, మరియు సింతంటిక్ పైరిత్రాఇడ్ లు మందులు కలిపినా మిశ్రమంలు ఉంటాయి కావునా బయో మందులు పిచకారి చేయవద్దు. పైన చెప్పిన విదంగా మిరప రైతులు సస్య రక్షణ చర్యలు చేపట్టటం వలన మంచి దిగుబడులు సాదించ వచ్చునని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమం లో రైతులు పాల్గొన్నారు.

# అమరవీరుల త్యాగాలు జాతి ఉన్నంత వరకు గుర్తుండి పోతాయి

### ప్రజల రక్షణే ధ్యేయంగా ప్రతి పోలీసు పని చేయడమే అమరవీరులకు ఇచ్చే నివాళి

### ఈస్ట్ జోన్ డిసిపి పి. రవీందర్

పరకాల, అక్టోబర్ 29, సూర్య న్యూస్: విధి నిర్వహణ లో ప్రాణాలు కోల్పోయిన పోలీసు అమర వీరుల త్యాగాలు జాతి ఉన్నంత వరకు గుర్తిండి పోతాయని ఈస్ట్ జోన్ డిసిపి పి. రవీందర్ అన్నారు. మంగళవారం పోలీస్ అమర వీరుల సంస్కరణ దినోత్సవ సందర్భంగా పరకా ల పట్టణంలోని జిఎంఆర్ ఫంక్షన్ హాల్ లో మెగా రక్తదాన శిబిరాన్ని పరకాల ఏసిపి కిషోర్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఈస్ట్ జోన్ డిసిపి పి. రవీందర్ హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఈస్ట్ జోన్ డిసిపి రవీందర్ మాట్లాడుతూ ప్రజల రక్షణే ధ్యేయంగా ప్రతి పోలీసు పని చేయడమే అమర వీరులకు ఇచ్చే నిజమైన నివాళి అన్నారు. ఎదుటి వారి ప్రాణాలను కాపాడేందుకు రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశామని , రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికి ఏసిపి కిషోర్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు. రక్తదాన శిబిరంలో 106 యూనిట్ల రక్తాన్ని రెడ్ క్రాస్ సొసైటీ సేకరించారు. కార్యక్రమంలో పరకాల సిఐ క్రాంతి కుమార్, ఎస్సై రమేష్, ఆత్మకూర్ సిఐ సంతోష్, ఎస్సై పరమేష్, దామెర ఎస్సై అశోక్, శాయంపేట ఎస్సై ప్రమోద్ కుమార్, పరకాల సబ్ డివిజన్ పోలీస్ సిబ్బంది, డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.








# ప్రమాదకరంగా ప్రయాణం

### కూలీల జీవితాలతో చెలగాటం ఆడుతున్న డ్రైవర్లు

మంగపేట, అక్టోబర్ 29, సూర్య(మేజర్ న్యూస్):ములుగు జిల్లా మంగపేట మండలంలో వ్యవసాయ పనులకు వెళ్లే కూలీల ప్రయాణం ప్రమాద కరంగా మారింది. ఓ ట్రాక్టర్ డ్రైవర్ కూలీలను ట్రాక్టర్ మీదనే కాకుండా వెనుక భాగంలో ఉన్న కల్తి వేటర్ మీద సైతం తరలించడంతో ఇది చూసిన పలువురు విస్తుపోయారు. ఏ కొంచెం ఆదమరిచిన ప్రయాణంలో ప్రమాదం చోటుచేసుకుం టుందని అంటున్నారు. ఒక్క పక్క ప్రభుత్వం మరో పక్క అధికారులు నిత్యం ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, ప్రమాద కరంగా ప్రయాణం చేయొద్దని హెచ్చరిస్తున్నా, కొంత మంది తమ స్వార్ధ ప్రయోజనాల కోసం కూలీల ప్రాణా లతో చెలగాటం ఆడుతున్నారని పలువురు మండి పడుతున్నారు. అధిక లోడ్ కారణంగా డ్రైవర్ నిర్లక్ష్యంతోనో రాష్ట్రంలో చాలా చోట్ల కూలీలు ప్రయాణిస్తున్న వాహనాలు ప్రమాదానికి గురై వారి కుటుంబాలు రోడ్డున పడ్డ సందర్భాలు అనేకం. ఇటువంటి ఘటనలు ఎన్నో జరుగుతున్న కొందరు తమ స్వార్థం కోసం అధిక లోడ్ తో కూలీలను తరలిస్తున్నారు. దీని కారణంగా ప్రమాదాలు చోటుచేసుకుని తమ కుటుంబాలకి దూరం అయ్యే పరిస్థితులు ఏర్పడుతున్నాయని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇక నైనా ఇటువంటి ప్రయాణాలు చేయకుండా సంబంధిత అధికారులు కూలీలకు అవగాహన కల్పించి, అధిక లోడ్



తో వాహనాలు నడుపుతున్న డ్రైవర్లపై చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.




### నూతన తహసీల్దార్‌ను సన్మానించిన తుడుందెబ్బ నాయకులు

తాడ్వాయి అక్టోబర్ 29 మేజర్ న్యూస్ సూర్య: తాడ్వాయి మండల నూతన తహసీల్దార్ గా బాధ్యతలు చేపట్టిన గిరిబాబు ను తుడుందెబ్బ నాయకులు మర్యాద పూర్వకంగా కలసీ శాలువతో సత్కరించి పుష్ప గుచ్చం అందజేసి శుభాకంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొప్పుల రవి ఏ ఎస్ యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోర్నిబెల్లి గణేష్ ,జిల్లా తుడుం దెబ్బ నాయకులు పాయం కోటి , తాడువాయి మండలం అధ్యక్షులు మోకాళ్ళ వెంకటేష్, యాలం విక్రమ్, సురేష్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కిషోర బాలికల కోసం స్నేహ సంఘాలు

### భవిష్యత్తు బాట స్నేహ సంఘం కావాలి

### స్నేహ సంఘము బాలికలకు ఒక ఆయుధం కావాలి

### మండల ప్రాజెక్టు మేనేజర్ ముక్కెర ఈశ్వర్

### కస్తూర్బా స్పెషల్ ఆఫీసర్ మెట్టుపల్లి జ్యోతి




చెన్నారావుపేట అక్టోబర్ 29 (సూర్య మేజర్ న్యూస్): గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాల ఆవరణలో విద్యార్థులకు స్నేహ బాలికల సంఘాల అవగాహన కార్యక్రమంను మంగళవారం కస్తూర్బా స్పెషల్ ఆఫీసర్ మెట్టుపల్లి జ్యోతి అధ్యక్షతన నిర్వహించారు.ఈ సమావేశంలో మండల ప్రాజెక్టు మేనేజర్ ముక్కెర ఈశ్వర్ పాల్గొని మాట్లాడారు. గ్రామీణ పేదరిక నిర్మూలన కార్యక్రమంలో భాగంగా గత 21 సంవత్సరాల నుండి అనేక కార్యక్రమాలను మహిళలకు, పేదలకు, రైతులకు రకరకాల సేవా కార్యక్రమాలలో ప్రాజెక్టు తరుపున పని చేయడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం స్నేహ సంఘాల ద్వారా 14 నుండి 18 సంవత్సరాల వయసు గల కిశోర బాలికల కోసం పనిచేయడానికి ప్రాజెక్ట్ సిబ్బంది సిద్ధంగా ఉన్నారని, స్నేహ సంఘాల ద్వారా బాలికలను ఒక్కటి చేస్తూ ఆరోగ్యము, పోషణ, విద్య, రక్షణ, బాలల హక్కులు, జండర్ మొదలగు అంశాలపై అవగాహన కల్పించి విద్యతో పాటు సామాజిక స్థితిగతులను,వాస్తవ పరిస్థితులను వారికి వివరించనున్నట్లు తెలిపారు. అలాగే వీరిలోని నూన్యత భావాన్ని తొలగిస్తూ, మంచి నాయకత్వ పటిమతో ముందుకు నడిపించడమే స్నేహ సంఘాల యొక్క ఉద్దేశమని దీనికోసం మండలంలో స్నేహ సంఘాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. అనంతరం కస్తూర్బా స్పెషల్ ఆఫీసర్ మెట్టుపల్లి జ్యోతి మాట్లాడుతూ మన దేశ భవిష్యత్తు ప్రస్తుత యువత మీద ఉందని యువతను సన్మార్గంలో పెట్టడమే మన దేశ నిజమైన సంపదని ఈ క్రమంలో గ్రామీణ బాలికలకు స్నేహ సంఘాల ద్వారా ఒక వేదికను కల్పించి, భావిభారత యువతను తయారు చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్న పేదరిక నిర్మూలన సిబ్బంది అధ్యాపక బృందం స్నేహ సంఘాల విషయంలో పూర్తి నిబద్ధతతో పని చేస్తామన్నారు. స్నేహ అనేది ఒక పేరు కాదు రాబోయే యువతలో ఒక స్థైర్యాన్ని ,ఒక నమ్మకాన్ని, తోడుండే ఒక ఆయుధంగా బాలికలు ఈ సంఘాలను వాడుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు పల్లవి, సుజాత, కవిత, రజిని, రజిత, షాహీన, స్వప్న, కమ్యూనిటీ కోఆర్డినేటర్లు కట్టయ్య, సుజాత, మంజుల, శ్రీలత, మాణిక్యం, పుప్పాల రజిత, తదితరులు పాల్గొన్నారు.

## చట్టాలపై విద్యార్థులు అవగాహన పెంపొందించుకోవాలి

**గణపురం ఎస్ఐ రేఖ అశోక్**

**అమరవీరుల వారోత్సవాల సందర్భంగా ఓపెన్ హౌస్**




గణపురం అక్టోబర్ 29 మేజర్ న్యూస్ సూర్య: ప్రతి విద్యార్థి చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలని గణపురం ఎస్ఐ రేఖ అశోక్ అన్నారు. పోలీసు అమరవీరుల వారోత్సవాలను పురస్కరించుకొని మంగళవారం గణపురం పోలీస్ స్టేషన్ లో విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు ఓపెన్ హౌస్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ పోలీసుల అమరవీరుల స్ఫూర్తితో వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని వారిని గుర్తు చేసుకుంటూ వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. అందులో భాగంగా విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు పోలీస్ స్టేషన్లో ఓపెన్ హౌస్ నిర్వహించి ఆయుధాల వినియోగం చట్టాలపై అవగాహన కల్పించినట్లు ఎస్ఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బందితోపాటు మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

## బీసీ ఉద్యమాన్ని బలోపేతం చేస్తాం

**బీసీ ఆజాది యూత్ ఫెడరేషన్**

**జాతీయ అధ్యక్షులు సంజయ్ కుమార్**



మంగపేట, అక్టోబర్ 29, సూర్య(మేజర్ న్యూస్):గ్రామ గ్రామానా బీసీ ఉద్యమాన్ని బలోపేతం చేస్తామని బీసీ ఆజాది యూత్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ అన్నారు. సోమవారం మంగపేట మండలంలోని మల్లూరు గ్రామంలో ఏర్పాటు చేసిన ముఖ్య నాయకుల సమావేశంలో జక్కని సంజయ్ కుమార్ హాజరై మాట్లాడుతూ దేశ జనాభాలో సగ భాగానికి పైగా ఉన్న బీసీలు అన్ని రంగాల్లో వెనుకబడి ఉన్నారని తెలిపారు. అట్టడుగు వర్గాల వారు అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుందని, దీనిని దృష్టిలో పెట్టుకొని బీసీల సంక్షేమానికి, హక్కుల సాధనకు ప్రభుత్వాలు పని చేయాలని లేని పక్షంలో బీసీల పోరాటంలో తప్పక తగిన మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. అనంతరం బీసీ ఆజాది యూత్ ఫెడరేషన్ ములుగు జిల్లా అధ్యక్షులుగా మంగపేట మండలం, మల్లూరు గ్రామానికి చెందిన ఉర్లగొండ మురళీ గౌడ్ ను నియమిస్తూ జాతీయ అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. కార్యక్రమంలో బీసీ ఆజాది యూత్ ఫెడరేషన్ నాయకులు పాల్గొన్నారు.

## బుగులోని జాతర వేలం పాటలు ఖరారు

**రూ.3,54,500 వచ్చినట్లు జాతర ఈవో బిళ్ల శ్రీనివాస్**



రేగొండ, అక్టోబర్ 29(మేజర్ న్యూస్ సూర్య): బుగులోని జాతర వేలం పాటలు ఖరారు కాగ మొత్తం రూ.3,54,500 వచ్చినట్లు జాతర ఈవో బిళ్ల శ్రీనివాస్, జాతర చైర్మన్ రొంటాల వెంకటస్వామి తెలిపారు. మంగళవారం తిరుమలగిరి గ్రామంలోని గ్రామ పంచాయతీ వద్ద దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ యం.కవిత ఆధ్వర్యంలో వేలం పాటలు నిర్వహించారు.దీంతో లడ్డు పులిహోర గత యేడాది రూ.1,95000 లు రాగా ఈ యేడాది రూ.2,0,3000 లు హెచ్చు వచ్చిందని అలాగే కొబ్బరి కాయలు గత సంవత్సరం రూ.1,45,000 లు రాగా ఈ సంవత్సరం రూ.1,47,000 లు వచ్చినట్లు తెలిపారు.పుట్నాలు పాలాలు గత సంవత్సరం రూ.4000 రాగా ఈ యేడాది రూ.4500 లు హెచ్చు వచ్చిందని అన్నారు.ఈ టెండర్ల మొత్తం రూ.3,54,500 లు వచ్చినట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో తిరుమలగిరి కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు నిమ్మల విజేందర్,నాయకులు గంగుల రమణారెడ్డి,పల్నాటి శ్రీను,జాతర డైరెక్టర్ లు సుంకు జితేందర్,పూజారి కురుమాచలం వెంకటేశ్వర్లు, కారాట్ల పల్లి రాజేందర్,చింతల బిక్షపతి, కడవెన భాస్కర్,మునిగల పాపారావు,జాతర సిబ్బంది గ్రామస్తులు,తదితరులు, పాల్గొన్నారు.

## సీపీఎం పట్టణ కార్యదర్శిగా హన్మకొండ శ్రీధర్ ఎన్నిక



నర్సంపేట అక్టోబర్ 29 మేజర్ న్యూస్ (సూర్య): పట్టణంలోని ఐఎంఎ ఫంక్షన్ హాల్ లో సీపీఎం పట్టణ 8వ మహా సభలు జరిగాయి. ఈ సందర్భంగా ప్రతినిధులు నూతన కమిటీ ని ఎన్నుకున్నారు. పట్టణ కమిటీ కార్యదర్శి గా హన్మకొండ శ్రీధర్, పట్టణ కమిటీ సభ్యులుగా గడ్డమీది బాలకృష్ణ, కందికొండ రాజు, ఇప్ప సతీష్, కలకోట అనిల్, ఎండీ ఫరీదా, వజ్జంతి విజయ, బిట్ర స్వప్న, ఉదయగిరి నాగమణి లను ఎన్నుకున్నారు.ఈ సందర్బంగా హన్మకొండ శ్రీధర్ మాట్లాడుతూ పట్టణంలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు నిర్వహిస్తామని, సీపీఎం పార్టీ అభివృద్ధికి సమిష్టిగా పనిచేస్తామని, సీపీఎం పట్టణ కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం పట్ల పట్టణ కమిటీ సభ్యులకు, పార్టీ కార్యకర్తలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## అమీనాబాద్ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ జ్యోతి పై వాల్టా కేసు నమోదు

**పాఠశాల ఆవరణలో 65 చెట్లు నరికినట్లు గుర్తించిన అటవీ శాఖ అధికారులు**

**'సూర్య 'కథనానికి స్పందన**



చెన్నారావుపేట అక్టోబర్ 29 (సూర్య మేజర్ న్యూస్): మండలంలోని అమీనాబాద్ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ జ్యోతి పై అటవీ హక్కు చట్టం ఉల్లంఘన కింద వాల్టా కేసును నమోదు చేసినట్లు నాగారం బీట్ ఆఫీసర్ యోగి, నెక్కొండ బీట్ ఆఫీసర్ అంజద్ లు తెలిపారు. మంగళవారం 'సూర్య, దినపత్రికలో అమీనాబాద్ మోడల్ స్కూల్ లో అక్రమంగా చెట్ల నరికివేత...! అని వచ్చిన కథనానికి ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ రవికిరణ్, సెక్షన్ ఆఫీసర్ సరితలు వెంటనే స్పందించారు. వారి ఆదేశాల మేరకు అమీనాబాద్ మోడల్ స్కూల్ ను సందర్శించినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ జ్యోతి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారం కార్యక్రమంలో భాగంగా పాఠశాల ఆవరణలో నాటిన 65 చెట్లను అటవీ శాఖ అధికారుల అనుమతి లేకుండా చెట్లను అక్రమంగా నరికి వేసినట్లు గుర్తించినట్లు తెలిపారు. నరికి వేసిన చెట్లను పంచనామా నిర్వహించుకుని అనుమతి లేకుండా 65 చెట్లను నరికి వేసినందుకుగాను అటవి హక్కు చట్టం ఉల్లంఘన కింద ప్రిన్సిపాల్ జ్యోతి పై వాల్టా కేసును నమోదు చేసినట్లు వారు తెలిపారు. వారి వెంట చెన్నారావుపేట ఎంపీడీవో నల్ల శ్రీవాణి, మండల పంచాయతీ అధికారి అంబటి శ్రీధర్ రాజు, బేస్ క్యాంపు నాగరాజు, గ్రామపంచాయతీ కార్యదర్శి నిట్టు, పాల్గొన్నారు.

## ప్రౌబెల్ మోడల్ పాఠశాలలో ఘనంగా ఫ్రూట్స్ డే వేడుకలు



గణపురం అక్టోబర్ 29 మేజర్ న్యూస్ సూర్య: గణపురం మండల కేంద్రంలోని ప్రౌబెల్ మోడల్ పాఠశాలలో మంగళవారం ఫ్రూట్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రీ ప్రైమరీ క్లాస్ ల విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు వివిధ రకాల ఫ్రూట్స్ తో పాఠశాల ఆవరణలో పేర్చి పండ్ల విశిష్టత తెలుసుకొని వాటిని రైమ్స్ ద్వారా టీచర్లు పిల్లలకు అర్థమయ్యే విధంగా నేర్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాఠశాల ప్రిన్సిపాల్ ల్యాదల్ల

# మహిళామణులను కోటీశ్వరులను చేస్తాం

## స్వయం సహకార సంఘాలకు వడ్డీ లేని రుణం అందజేసిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి




నర్సంపేట అక్టోబర్ 29 మేజర్ న్యూస్ (సూర్య):మహిళలను కోటీశ్వరులను చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని,మహిళలు ఇంటి పరిసరాలలో కూరగాయలు ఆకుకూరల సాగు చేయాలని,కుటీర పరిశ్రమలు గ్రామీణ సౌకర్యాలు కల్పించుకోవడం ద్వారా గ్రామాలు ఆర్థికంగా ఎదగాలని స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు.మంగళవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మహిళా స్వయం సహాయక సంఘాలకు ఎమ్మెల్యే దొంతి ఐదున్నర కోట్ల రూపాయల చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాట్లాడుతూ బ్యాంకుల సహకారంతో తీసుకునే వడ్డీ లేని రుణాలను పూర్తిస్థాయిలో సద్వినియోగపరుచుకొని మహిళలు ఆర్థికంగా ఎదగాలని, గ్రామాలలో ఇంటి పరిసరాలలో కూరగాయల చెట్లు పెట్టడం, కోళ్లు మేకలు పెంపకం, పాల ఉత్పత్తులు చేయడం ద్వారా గ్రామాలు ఆర్థికంగా ఎదుగుతాయని, మహిళలను కోటీశ్వరులు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని అన్నారు.కెనరా బ్యాంక్ రీజనల్ మేనేజర్ మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి ఇన్సూరెన్స్ పాలసీలు చేసుకోవాలని సంవత్సర కాలం పాటు చేసిన కష్టం తో వచ్చిన డబ్బు ఒక్కరోజు అనారోగ్యంతో పోతుందని,అందువల్ల ప్రతి కుటుంబంలో ప్రతి ఒక్కరికి సంవత్సరానికి 20 రూపాయలతో ఆరోగ్యాన్ని రక్షించుకోవడం కోసం హెల్త్ పాలసీలు తీసుకోవడం ద్వారా కుటుంబంలో ఆర్థికంగా చితికి పోకుండా ఉంటాయని సూచించారు.స్వయం సహకార సంఘాలకు కెనరా



బ్యాంక్ వారి ఆధ్వర్యంలో మండలంలోని 11 గ్రామాలకు గాను 55 గ్రూపులకు ఐదున్నర కోట్ల రూపాయలు కుటీర పరిశ్రమలు ఇతర పరిశ్రమలకు గాను మహిళా సాధికారత కొరకు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అందజేశారు.ఈ కార్యక్రమంలో సిడిపిఓ అడిషనల్ డైరెక్టర్,ఎంపీడీవో, మండల సమైక్య అధ్యక్షులు, స్థానిక ప్రజాప్రతినిధులు, మహిళలు పాల్గొన్నారు.

# మంత్రి పొన్నం పై మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ విమర్శలు సరికావు



## -జిల్లా కాంగ్రెస్ నాయకులు కొలుగూరి రాజు

భీమదేవరపల్లి అక్టోబర్ 29 మేజర్ న్యూస్ : భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్ లో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో సీనియర్ నాయకులు కొలుగూరి రాజు గురువారం నాడు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మంత్రి పొన్నం ప్రభాకర్ పై మాజీ శాసనసభ్యులు సతీష్ కుమార్ చిగురుమామిడి లో మంత్రిపై విమర్శలు చేయడం సరి అయినది కాదని గత పది సంవత్సరాలలో నియోజకవర్గానికి ఎటువంటి నిధులు తీసుకురాకుండా గౌరవెల్లి ప్రాజెక్టు పూర్తి చేయకుండా ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉన్న చందంగా గత పది సంవత్సరాలు గత ప్రభుత్వం ఎటువంటి అభివృద్ధి చేయకుండా గడిపేసిందని విమర్శించారు.సతీష్ కుమార్ గత పది సంవత్సరాలలో నియోజకవర్గ ప్రజలకు కలవాలంటే హన్మకొండలోని తన నివాసానికి వెళ్లి కలవాల్సిన దుస్థితి ఉండేదని కనీసం సతీష్ కుమార్ కి నియోజకవర్గంలో ఓటు హక్కు కూడా లేదు 10 సంవత్సరాలలో కనీసం ఓటు అన్న వేసుకోవాలని తెలియని వ్యక్తి మంత్రిపై కరీంనగర్ కు మంత్రివా హుస్నాబాద్ నియోజకవర్గానికి కాదని మాట్లాడడం దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉంది.నామినేషన్ వేయడానికి ముందే హుస్నాబాద్ నియోజకవర్గానికి తన ఓటు హక్కును మార్చుకొని హుస్నాబాద్ లో నివాసం ఏర్పరచుకొని ఇక్కడి ప్రజలతో మమేకమైతు ప్రజలకు అందుబాటులో ఉంటున్నటువంటి మంత్రిపై మాట్లాడే నైతిక హక్కు సతీష్ కుమార్ కు లేదని విమర్శించారు.గౌరవెల్లి భూ నిర్వాసితులకు త్వరలోనే పూర్తి న్యాయం చేస్తారని తెలిపారు.సిద్దిపేట జిల్లాకు సంబంధించిన నామినేటెడ్ పోస్ట్ హుస్నాబాద్ నియోజకవర్గానికి చెందిన దళితుడికి సిద్దిపేట గ్రంథాలయ చైర్మన్గా అవకాశం కల్పించడం జరిగింది.

ఇంటిగ్రేటెడ్ స్కూలు కరీంనగర్ నుండి హుస్నాబాద్ వరకు హుస్నాబాద్ నుండి ఇతర మండలాలకు రోడ్డు సౌకర్యం కొరకు నిధులు మంజూరు చేయడం గడిచిన వేసవి కాలంలో నీటి సమస్యను దూరం చేయడానికి బోర్లు వేసి మోటార్ బిగించి నీటి ఎద్దడిని తీర్చడం జరిగింది రైతులకు గిట్టుబాటు ధర కల్పించడంలోనూ అమ్ముకున్న పంటకు సొమ్ము 48 గంటల్లోపు ఇవ్వడానికి చర్యలు తీసుకోవడం ఇవన్నీ మాజీ ఎమ్మెల్యే కు కనబడటం లేదా రోడ్డు నిర్మాణంలో వంపులు దింపులు సరిచూసే కార్యక్రమం అది ఇంజనీరింగ్ కు సంబంధించినది కానీ మంత్రికి సంబంధించినది కాదని దానికి సంబంధించిన టెక్నికల్ టీం రోడ్డు ఎలా ఉండాలో నిర్ణయిస్తుంది కానీ ఎమ్మెల్యేలు నిర్ణయించరని విషయం కూడా తెలియదని ఎద్దేవా చేశారు.ఈ కార్యక్రమంలో ఆదరి రవీందర్ నారగోని నరేందర్ గజ్జల సురేష్ గుడికందుల రాజు పోచంపల్లి రాజిరెడ్డి మాడుగుల వీరస్వామి దస్తరి కిషోర్ జానా ప్రవీణ్ పెద్దవేన హరికృష్ణ మాడుగుల సంపత్ ప్రకాష్ మాచర్ల సదానందం ఎండి ఫరీద్ నాగరాజు మీసా మహేష్ రవీందర్ ప్రవీణ్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

రాయపర్తి అక్టోబర్ 29 (మేజర్ న్యూస్ సూర్య) : మండలంలోని కాట్రపల్లి గ్రామానికి చెందిన గ్రామపంచాయతీ పారిశుద్ధ కార్మికుడు గాదరి యాకయ్య ఇటీవల గుండెపోటుతో మృతి చెందడంతో విషయం తెలుసుకున్న కాంగ్రెస్ మండల పార్టీ నాయకులు మంగళవారం యాకయ్య కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు ఈ సందర్భంగా వారి కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటామని వారికి భరోసా ఇచ్చారు అదేవిధంగా మండలంలోని ఏకే తండా గ్రామానికి చెందిన గ్రామ పార్టీ అధ్యక్షుడు వీర్య నాయక్ గత కొద్దిరోజుల క్రితం బైక్ ప్రమాదానికి గురై ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా అతని ఇంటికి వెళ్లి వీరు నాయకును పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు తనకు పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హమ్యా నాయక్ మండల పార్టీ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి పాలకుర్తి దేవస్థాన చైర్మన్ కృష్ణమాచార్యులు నాయకులు కృష్ణారెడ్డి పెండ్లి మహేందర్ రెడ్డి రెంటాల గోవర్ధన్ రెడ్డి చిర్ర మల్లయ్య కుందూరు జయపాల్ రెడ్డి సుదర్శన్ రెడ్డి బాబు నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్లో ఓపెన్ హౌస్



చిట్యాల అక్టోబర్ 29 మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ లో ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. పోలీసుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఓపెన్ హౌస్ నిర్వహించారు. కేంద్ర రాష్ట్రలలో విధులు నిర్వహించి అమరులైన పోలీస్, ఆర్మీ, సిఆర్పిఎఫ్, ఇతర బెటాలియన్ జవాన్లకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిఐ మల్లేష్ యాదవ్ మాట్లాడుతూ దేశ రక్షణలో పోలీసుల విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన అమర జవానుల స్మారకార్థం ప్రతి సంవత్సరం పోలీస్ వారోత్సవాలు నిర్వహిస్తు న్నట్లు సిఐ తెలిపారు. ఈ సందర్భంగా వివిధ రకాల ఆయుధాలను ఎలా వాడాలో సీఐ విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ శ్రవణ్ కుమార్, చిట్యాల పోలీస్ సిబ్బంది, సువిద్యా డిగ్రీ కళాశాల, స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల, చల్లగరిగ వాణి విద్యానికేతన్ విద్యార్థులు ఓపెన్ హౌస్ లో పాల్గొన్నారు.

## బాణసంచా విక్రయాలకు అనుమతి పొందాలి



చిట్యాల, అక్టోబర్ 29 మేజర్ న్యూస్: మండలంలో బాణా సంచా విక్రయ దారులు అగ్నిమాపక అధికారి వద్ద నుండి ధ్రువీకరణ పత్రం పొందాలని, గ్రామ పంచాయతీ పర్మిషన్ ఉండాలని స్థానిక ఎస్సై శ్రావణ్ కుమార్ తెలిపారు అనుమతులు పొందాక బాణా సంచాలను జనావాసాలకు దూరంగా బయట ఉంచి విక్రయించాలన్నారు. విక్రయ దారుల వద్ద తప్పకుండా ఫైర్ సేఫ్టీ కొరకు నీరు, ఇసుక, కార్బన్డయా క్సైడ్ వాయువు తప్పని సరిగా అందుబాటులో ఉండాలని సూచించారు. అనుమతులు లేకుండా బాణసంచా విక్రయాలు చేస్తే వారిపై చర్యలు తీసుకుంటామని ఎస్సై శ్రావణ్ కుమార్ తెలిపారు.

## రైతులు పండించిన పంటకు సరైన గిట్టుబాటు ధరలను కల్పించాలి



ఇనుగుర్తి అక్టోబర్ 29, మేజర్ న్యూస్ (సూర్య): రైతులు పండించిన అన్ని రకాల పంటలకు సరైన గిట్టుబాటు ధరలను కల్పించాలని అఖిల భారత రైతు కూలీ సంఘం తరపున మంగళవారం ఇనుగుర్తి మండల తాహశీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ నరసింహ రావుకు వినతి పత్రం అందజేశారు.అనంతరం అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు కే భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ రైతులకు అవసరమైన,నాణ్యమైన విత్తనాలను ఎరువులను సబ్సిడీపై అందించడంలో ప్రభుత్వం విఫలమవుతుందని,దాంతో ప్రైవేట్ కంపెనీలు,దళారీలు నకిలీ విత్తనాలను రైతులకు విక్రయిస్తూ మోసం చేస్తున్నారని ఫలితంగా చీడపీడలు నశించకపోవడంతో రైతులు ఆశించిన దిగుబడి రాకుండా అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారని అన్నారు.రైతు వ్యతిరేక విధానాల వల్ల దేశంలో,రాష్ట్రంలో రైతుల ఆత్మహత్యలు పెరిగిపోతున్నాయని రైతుల ఆత్మహత్యల్లో తెలంగాణది నాలుగో స్థానమని ఈ సందర్భంగా అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో రైతుల పరిస్థితి దయనీయంగా మారిందని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల పండించిన అన్ని రకాల పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని,రైతాంగానికి అన్ని రకాల విత్తనాలు,పురుగుల మందులు సబ్సిడీలో ఇవ్వాలని,నకిలీ విత్తనాలను అరికట్టాలని అన్నారు.అదేవిధంగా ఆత్మహత్యలు చేసుకున్న రైతులకు 20 లక్షల రూపాయల పరిహారం చెల్లించాలని,రెండు లక్షల పైన ఉన్న రైతుల రుణాలను పూర్తిస్థాయిలో మాఫీ చేయాలని,అర్హులైన అందరికీ రైతు భరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్కే చిన్న మౌలానా,ఎస్కే హుస్సేన్,గూగులోత్ శంకర్,రమేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## వచ్చేది దళిత బహుజన రాజ్యమే

### -అగ్రకులాలకు బీసీలకు బానిసలుగా మారకండి

### -గులగట్టు దాసు ప్రముఖ అంబేద్కర్ వాది



దంతాలపల్లి అక్టోబర్29 (సూర్య మేజర్ న్యూస్) రాష్ట్రంలో రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా దళిత బహుజనులు కూడా ఎదిగారు అంబేద్కర్ ఇచ్చిన ఓటు హక్కును సంపూర్ణంగా వినియోగించు కుంటున్నాం అగ్రకులాల సంపన్నులు తమ ప్యాలేస్లు ఫామ్ హౌస్ లనుండి బయటకు వచ్చి క్యూ లో నిలబడి ఓటువేసే ఓపిక లేకుండాపోయింది తెలంగాణ లో లంబాడీలు మాల మాదిగలు పూర్తిగా తమ ఓటు తమకే వేసుకునే చైతన్యం వచ్చింది బీసీల లో కూడా కుల సంఘాలుప్రజా సంఘాల ప్రచారంతో మన మెంత మంది మో మనకంత వాటా అంటూ(సామాజిక న్యాయం ) కోసం పోరుచేస్తున్నారు కాంగ్రెస్ ప్రభుత్వం లో పూర్తి గా పదవులు రెడ్లకే ఇచ్చుకున్నారు ఇక మూసి నది పేరుతో ప్రజల రక్తాన్ని శ్రమను (పేదల శ్రమ) దోచుకోవాలని చూస్తున్నారు మూసి సుందరీకరణ బడా మోసం ప్రజలారా ప్రభుత్వ మార్పు కోరుకున్నాము మార్పు రావాలి అని భావించింది మనం దోపిడీ చేస్తున్నది అడిపత్య కులాలు ఇది ముమ్మాటికి నిజం అంబేద్కర్ మహాశయుడు ఓటు హక్కు అనే మహా ఆయుధాన్ని మనకందించారు కాంగ్రెస్ ప్రభుత్వం మన తేనె తుట్టే పై.(మన బ్రతుకుల పై) రాయి విసురుతోంది తేనె టీగలై విజృభించాలి దళిత బహుజను ల బ్రతుకులు మార్చు కోవాలి ఓటు అనే ఆయుధంతో దళిత బహుజన రాజ్యాన్ని సాధించుకోవడానికి ప్రజలు ఓటుకు నోటును వదులు కుందాం అధికారమే లక్ష్యంగా పని చేద్దాం అని దాసు అంబేద్కర్ వాది ప్రజలకు జర్నలిస్టు సోదరులకు హితవు పలికారు

# రైతాంగానికి షరతులు లేకుండా 2 లక్షల రుణమాఫీ చేయాలి



### కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను వెంటనే నెరవేర్చాలి

### సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ (ప్రజాపంథా) బయ్యారం మండల కార్యదర్శి బిళ్ళ కంటి సూర్యం

బయ్యారం అక్టోబర్ 29 మేజర్ న్యూస్ (సూర్య): కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలని రైతులు పండించిన పంటకు స్వామినాథన్ కమిషన్ సిఫారసు మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ అఖిలభారత రైతు సంఘం ఏఐపీకేఎస్ ఆధ్వర్యంలో ఈరోజు బయ్యారం మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేసి అధికారులకు వినతిపత్రం ఇవ్వడం జరిగింది.అనంతరం ఈ కార్యక్రమం ఉద్దేశించి సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంద బయ్యారం మండల కార్యదర్శి బిల్లా కంటి సూర్యం మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో షరతులు లేకుండా రెండు లక్షల రుణాలు ఏకకాలంలో రైతులకు రుణమాఫీ చేస్తానని రాష్ట్రంలో సాగు చేస్తున్న అన్ని పంటలకు క్వింటాలకు 500 బోనస్ మరియు ఖరీఫ్ రబ్బీ సీజన్లో ఎకరాకు 15 వేల రైతు భరోసా కల్పిస్తానని ప్రధానంగా వాగ్దానం చేశారు అధికారంలోకి రాగానే రుణమాఫీకి అనేక కొర్రీలు అన్ని పంటలకు 500 బోనసివకుండా రైతులను మోసం చేయడానికి సిద్ధపడుతున్నారని అన్నారు 500 బోనస్ కేవలం సనధాన్యానికే అనికూని రాగాలు తీస్తూ ఎగనామం పెట్టడానికి ప్రయత్నిస్తున్నారని దీనిపై మంత్రులు తలా ఒక మాట మాట్లాడుతూ రైతులను అయోమయంలో ఉంచుతున్నారని అన్నారు పాత రుణాలు కాక నూతన రుణాలు బ్యాంకులు మంజూరు చేయక రైతులు ప్రైవేటు వడ్డీ వ్యాపారుల వద్ద అధిక వడ్డీలకు తెచ్చి వ్యవసాయం చేయాల్సిన స్థితిని కాంగ్రెస్ పార్టీ కల్పించిందని ఇది మోసమేనని అన్నారు ఇప్పటికైనా రైతాంగానికి ఎటువంటి షరతులు లేకుండా 2 లక్షల రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు ఎన్నికల ప్రణాళికలో 10 రకాల పంటలకు 500 బోనస్ వాగ్దానాన్ని బొందపెట్టి సన్నధాన్యానికే 500 బోనస్ ఇస్తామనడం ఎంతమటికి కరెక్ట్ అని అన్నారు రైతు భరోసా కింద రైతులకు ఎకరాకు 15000 ఇస్తానని చెప్పిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారు ఖరీఫ్ సీజన్లో ఇవ్వలేమని రబి కి మాత్రమే ఇస్తానని ప్రకటించడం రైతులను మోసం చేయడం కాదా అని అన్నారు 55 సంవత్సరాలు పూర్తి చేసుకున్న రైతులకు వ్యవసాయ కూలీలకు నెలకు పదివేల పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు అక్టోబర్ మొదటి వారంలో కొనుగోలు కేంద్రంలో ఏర్పాటు చేస్తామని చెప్పి నేటికీ కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయకపోవడం ప్రభుత్వం సరైనది కాదన్నారు గత అనుభవంలో కొనుగోలు కేంద్రాలు నిర్వహించి ధాన్యాన్ని కొనుగోలు చేయడానికి నిరాకరిస్తూ రైతులను బ్లాక్ మెయిల్ చేశారని కింటాకు 8 నుండి 9 కిలోల తరుగు డిమాండ్ చేసి రైతుల దగ్గర తీసుకున్నారని అన్నారు ఈ స్థితి ఈ సీజన్లో కొనసాగకుండా నిర్దిష్ట చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు మొక్కజొన్న ఎంఎస్పీ ధర కన్నా తక్కువ ధరలకు ప్రైవేట్ వ్యాపారస్తులు కొనుగోలు చేస్తున్నారని అన్నారు కొనుగోలు కేంద్రాల కేంద్రాలు ఎందుకు ఏర్పాటు చేయలేదని ప్రశ్నించారు కేంద్ర ప్రభుత్వం స్వామినాథ కమిషన్ సిఫారసు కు అనుగుణంగా ఎమ్మెస్పీ చట్టాన్ని పార్లమెంట్లో చట్టబద్ధ కల్పించాలని డిమాండ్ చేశారు ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని లేనిపక్షంలో ప్రజా ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని వారన్నారు.ఈ కార్యక్రమంలో అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘంరాష్ట్ర నాయకులు ఉమ్మ గాని సత్యం అఖిల భారత రైతు సంఘం నాయకులు గుర్రం పూర్ణ,సిపిఐఎంఎల్ మాస్ లైన్ బయ్యారం మండల నాయకులు జక్కుల యాకయ్య, పూజల లచ్చయ్య,జల్లి వెంకన్న, ఎస్కే జానీ టి సురేష్,నారాయణరెడ్డి,రవి తదితరులు పాల్గొన్నారు.

## మర్యాదపూర్వకంగా ఎస్సైని కలిసిన ప్రెస్ క్లబ్ నాయకులు




దంతాలపల్లి అక్టోబర్29 (సూర్య మేజర్ న్యూస్): దంతాలపల్లి నూతన ప్రెస్ క్లబ్ మండల కమిటీ సభ్యులు మండల అధ్యక్షులు చిల్ల నిరంజన్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి ఊడుగుల ఐలేష్, ఉపాధ్యక్షులు అనపర్తి వీరన్న, గౌరవ అధ్యక్షులు దాసు, పంతం సురేందర్ ముఖ్య గౌరవ సలహాదారుడు భూపతి కాశయ్య గౌడ్, కోశాధికారి మార్క వెంకన్న, సహాయ కార్యదర్శి పంతం విజయేందర్, కార్యదర్శి మిడతపల్లి సురేందర్, మంగళవారం మర్యాదపూర్వకంగా ఎస్సై పిల్లల రాజును ఘనంగా సాల్వతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## వీధి కుక్కల దాడి లో పదిమందికి తీవ్ర గాయాలు

### సీతారాంపురం తాటి వనంలోకుక్కల స్వైర విహారం

### మున్సిపాలిటీ అధికారులు చొరవ తీసుకోవాలి

### కుక్కల బారి నుండి ప్రజలను కాపాడాలి





పరకాల రూరల్ అక్టోబర్ 29 మేజర్ న్యూస్: పరకాల పురపాలక సంఘం లో విలీనమైన సీతారాంపురం గ్రామ శివారులోని తాటి వనంలో కుక్కలు స్వైర విహారం చేస్తూ పదిమందిని తీవ్రంగా గాయపరచడం జరిగింది. గాయపరిచిన వారిని వెంటనే 108 లో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు గాయపడిన వారు మాట్లాడుతూ సీతారాంపురం గ్రామంలో మరియు పరిసర ప్రాంతాల్లో కుక్కల బెడదతో చాలా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మున్సిపాలిటీ అధికారులు ప్రతి ఒక్క చొరవ తీసుకొని కుక్కల బారి నుండి ప్రజలను కాపాడాలని వెంటనే కుక్కలను గ్రామంలో పరిసర ప్రాంతాల్లో లేకుండా చేయాలని వారు అధికారులను వేడుకుంటున్నారు. సీతారాంపురం కు చెందిన పోశాల సంపత్ బుర్ర శంకర్ అడప సదానందం. తదితరులను కుక్కలు తీవ్రంగా గాయపరచడం జరిగింది. కుక్కలు సీతారాంపురంలో ఎక్కువగా ఉండడం వలన గ్రామస్తులు ఇంటి నుండి బయటకు రావాలంటే భయభ్రాంతులకు గురి కావడం జరుగుచున్నదని అవి చేసే దాడికి బలైపోతున్నారని వాటిని తక్షణమే అణిచివేయాలని వాటినుండి సీతారాంపురం ప్రజలను కాపాడాలని మరోసారి మున్సిపల్ అధికారులకు చేతులు జోడించి వేడుకుంటున్నామని అన్నారు.

## ప్రజలు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలి

### బీఆర్ఎస్ పార్టీ మండల మాజీ

### అధ్యక్షులు జాటోత్ హరీష్ నాయక్

### షిర్డీ సాయిబాబా దేవాలయంలో ప్రత్యేక పూజలు



కేసముద్రం,అక్టోబర్ 29, మేజర్ న్యూస్ (సూర్య): ప్రజలు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని బీఆర్ఎస్ పార్టీ కేసముద్రం మండల మాజీ అధ్యక్షులు జాటోత్ హరీష్ నాయక్ ఆకాంక్షించారు. హరీష్ నాయక్ జన్మదినం పురస్కరించుకొని మంగళవారం మహారాష్ట్రలోని షిరిడి సాయి బాబా దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా హరీష్ నాయక్ మాట్లాడుతూప్రజలు అష్టైశ్వర్యాలు, ఆయురారోగ్యాలు, సిరిసంపదలతో వర్ధిల్లేలా చూడాలని షిరిడి సాయిబాబాను వేడుకున్నట్లు తెలిపారు.

# 9వ జాతీయ ఆయుర్వేద దినోత్సవ వేడుకలు



తొర్రూర్ అక్టోబర్ 29 మేజర్ న్యూస్ (సూర్య )ఆయుర్వేద 9వ జాతీయ దినోత్సవ సందర్భంగా ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల తొర్రూర్ నందు ధన్వంతరి జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ఆయుర్వేద వైద్యశాల సీనియర్ వైద్యాధికారి డాక్టర్ పి కిరణ్ కుమార్ తో బాటు ఏరియా ఆసుపత్రి వైద్యులు డాక్టర్ రమేష్ ఉన్నత ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ జ్వలిత డాక్టర్ మిరాజ్ డాక్టర్ ప్రియాంక ఫార్మసిస్టులు రమేష్ మహేష్ మరియు ఇతర సిబ్బంది స్థానికులు రోగులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయుర్వేద విశిష్టతను ధన్వంతరి జయంతి సందర్భాన్ని ప్రజలకు ఆయుర్వేదం ఎలా ఉపయోగపడుతుంది అన్న విషయంలో అనేక విషయాలను ముఖ్యంగా స్త్రీలకు పిల్లలకు ఆయుర్వేదం అనే విషయంపై అనేక విషయాలను డాక్టర్ కిరణ్ కుమార్ గారు విశదీకరించారు. ధన్వంతరి జయంతి సందర్భంగా ఉన్నత అధికారుల సూచనల మేరకు స్థానిక ప్రభుత్వ బాలికల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల మరియు జూనియర్ కళాశాల యందు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి పిల్లలకి అవసరమైన ఆయుర్వేద మందులను ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. అలాగే దేశ ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ గారు పాల్గొన్న ధన్వంతరి జయంతి వేడుకల ప్రత్యక్ష ప్రసారాన్ని స్థానికులు ఆయుర్వేద వైద్య సిబ్బంది ఏరియా ఆసుపత్రి సిబ్బంది మరియు ఉన్నత ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది తో కలిసి వీక్షించారు. ఈ సందర్భంగా మరోసారి డాక్టర్ పి కిరణ్ కుమార్ ఆయుర్వేద విశిష్టతను అందరికీ తెలియజేశారు.



# నేషనల్ హైడ్రాలజి ప్రాజెక్టు ద్వారా భూగర్భ జలాల పెంపు







### జిల్లా భూగర్భ జలాల శాఖ అధికారి వేముల సురేష్

కొత్తగూడ, అక్టోబర్ 29 (మేజర్ న్యూస్ (సూర్య) భూగర్భ జలాల నియం త్రణ పెంపు పై మంగళ వారం, రోజున కొత్తగూడ మండల కేంద్రంలోని రైతు వేదికలో జిల్లా భూగర్భ జలాల శాఖ అధికారి వేముల సురేష్, అధ్యక్షతన జరిగిన సమా వేశంలో రైతులు, విద్యార్థి ని, విద్యార్థులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు,ఈ సందర్భంగా వేముల సురేష్, మాట్లాడుతూ నేషనల్ హైడ్రాలజీ ప్రాజెక్ట్ కార్యక్రమంలో భాగంగా జిల్లా భూగర్భ జలాలు శాఖ,షేర్ సేవా సంస్థ వారి ఆధ్వర్యంలో ఈ కార్య క్రమం నిర్వహించడం జరుగుతుందని, ప్రస్తుతం మారుతున్న కాలానికి అనుగుణంగా భూగర్భ జలాలుఅడుగంటిపోతున్న తరుణంలో వర్షపు నీరును ఎలా నిల్వా చేయాలి, ఇండ్లలో, పాఠశాలలో, ప్రభుత్వ కార్యాలయాల్లో, పరిశ్రమల్లో, ఇంకుడు గుంత లు నిర్మించడం ద్వారా భూగర్భ జలాలు పెంపొందించే విధంగా చర్యలు తీసుకోవాలని, అందుకు ప్రతీ ఒక్కరికీ బాధ్యతయుతంగా వ్యవ హరించాలని, చెక్ డ్యాంల నిర్మాణం, వర్షపు నీటి ప్రవాహం కట్టల నిర్మాణం, చెయ్యాలని, చెట్లు నాట డం ద్వారా వర్షాలు కురిసే అవకాశం ఉంటుందనీ, నీరు ను వృదా చేయకుం డా అందరికీ చైతన్యం కల్పించడానికి క్షేత్రస్థాయి లో ప్రచారం నిర్వహించి ప్రజల్లో అవగాహన కల్పిం చాల న్నారు.ఈ కార్య క్రమంలో భాగంగా భూగర్భ జలాల పరిరక్షణ కు సంబంధించి వ్యాసరచన పోటీలు, సైన్స్ ఫెయిర్స్, తదితర పోటీ కార్య క్రమాలు, నిర్వహించడం జరిగిందని ఇందులో ప్రతి భ కనబరిచిన విద్యార్థిని, విద్యార్థులకు బహుమ తులు ప్రధానం చేశారు, ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రధానో పాధ్యాయు లు రజిత, సాంబయ్య, సుధాకర్, కృష్ణమోహన్, సుబ్బారావు వనిత, హార్టి కల్చర్, వ్యవసాయ, ఇరి గేషన్, పంచాయతీరాజ్, పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు ప్రజలు పాల్గొన్నారు.

# ఉద్యమకారుల ఐక్యతే టియుజేఏసీ లక్ష్యం



### టీజేఎ స్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అంబటి శ్రీనివాస్

దుగ్గొండి అక్టోబర్ 29 (మేజర్ న్యూస్): తెలంగాణ రాష్ట్రం కోసం అహర్నిశలు శ్రమించి దాన్ని సాధించిన ఉద్యమకారుల నం దరినీ ఏకం చేసి వారి త్యాగాలను ప్రభుత్వం గుర్తించేటట్లు చేయడమే టి యు జేఏసీ ప్రధాన లక్ష్యం అని టీయు జేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అంబటి శ్రీనివాస్ అన్నారు. మండలంలోని గిన్నిబావిలో మంగళవారం జరిగిన తెలంగాణ ఉద్యమకారుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.ఎన్నో ఆకాంక్షలతో ఆశయాలతో ఎందరో మహనీయుల స్వప్నాలతో ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రం కెసిఆర్ కుటుంబ పాలన వల్ల సర్వనాశనం అయిందని విమర్శించారు. టిఆర్ఎస్ 10 సంవత్సరాల పాలనలో ఎన్నడూ కూడా ఉద్యమకారుల మాటెత్తలేదని, వారి గురించి ఆలోచించలేదని,వారిని పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే ఉద్యమకారులు, ఉద్యమ కళాకారులు అమరుల కుటుంబాలు ఎన్నికల్లో కేసీఆర్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రచారం చేసి ఓడించామని అన్నారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీల్లో ప్రతి ఉద్యమకారునికి 250 గజాల ఇంటి స్థలం, ఇంటి నిర్మాణ ఖర్చు, గుర్తింపు కార్డు, పెన్షన్ సౌకర్యం మొదలైనవి ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. హామీలను అమలుపర్చనియెడల ఉద్యమకారులందరినీ ఏకం చేసి ప్రభుత్వం పై పోరాటం చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఉద్యమకారుల ఉద్యమ కళాకారుల త్యాగాలు వృధా కావడానికి వీలులేదని అన్నారు. ఈ కార్యక్రమంలో టియుజెఐసి నర్సంపేట డివిజన్ కన్వీనర్ గుంటి రామచందర్, సెక్రెటరీ సాంబరాతి మల్లేశం,బొనగాని రవీందర్, బందెల సదానందం, పరుపాటి రఘూత్తమ్ రెడ్డి,సద్దిఅయిల్ రెడ్డి, బత్తుల ఐలయ్య, అనుముల రమ, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

# క్యూబా పై అమెరికా నిర్బంధ ఆంక్షలు ఎత్తివేయాలి




### జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామి

వరంగల్ ప్రతినిధి అక్టోబర్29 మేజర్ న్యూస్(సూర్య)క్యూబా పై అమెరికా సామ్రాజ్యవాద నిరంకుశ నిర్బంధ ఆంక్షలు ఎత్తివేయాలని సిఐటియూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సంఘీబావం తెలిపారు. వరంగల్ బీటు బజార్ నుండి వరంగల్ చౌరస్తా వరకు ప్లే కార్డ్స్ పట్టుకొని సంఘీభావంగా నిర్సన ప్రదర్శన నిర్వహించారుఈ కార్యక్రమంలో సిఐటియు వరంగల్ జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామి పాల్గొని మాట్లాడుతూక్యూభా పై అమెరికా అనేక సంవత్సరాలుగా నిర్భంధాన్ని,ఆంక్షలను విధిస్తూ ఆర్థిక - వాణిజ్యాన్ని దెబ్బతెస్తున్నది అన్నారు.దీంతో క్యూబా ప్రజానీకం తీవ్ర ఇబ్బందులు పడుతుంది అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా క్యూభా పై అమెరికా సామ్రాజ్యవాదం విధించిన నిర్భందాన్ని - ఆక్షలను ఎత్తివెయ్యాలని సంఘీభావం గా పోరాటాలు కూడా జరుగుతున్న విషయం తెలిసిందే 2024 ఆక్టోబర్ 28, 29 తేదీలలో ఐక్యరాజ్య సమితి సాధారణ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో క్యూభా పై అమెరికా సామ్రాజ్యవాదం విధించిన ఆక్షలను ఎత్తి వేయాలని ఐక్యరాజ్య సమితిలోతీర్మానం చెయ్యాలని డిమాండు చేశారు.ఈ కార్యక్రమంలో గున్నాల ప్రభాకర్ ఉపేందర్,అప్పాజీ వాణి,మీర్ షాజియా,దివ్య,ఇస్మాయిల్, జుబేదా,సూరయ్య,రాఘవరెడ్డి యాకూబ్ పాషా,లక్ష్మి,జహీద, సదానందం,మురళి,విజయ, మల్లేశం,రాజ్ కుమార్,మహబూబ్ తదితరులు పాల్గొన్నారు.

# పుట్టిన రోజు అన్నదానం చేయడం అభినందనీయం తొర్రూరు సిఐ జగదీష్



తొర్రూరు అక్టోబర్ 29 మేజర్ న్యూస్( సూర్య )తొర్రూరు పట్టణ కేంద్రంలో పేద ప్రజలకు ప్రతి మంగళవారం అన్నదాన కార్యక్రమం చేపట్టడం అభినందనీయమని తొరూరు సిఐ కె.జగదీష్ అన్నారు.డివిజన్ కేంద్రంలోని జయశంకర్ సర్కిల్ లో మదర్ వాలంటరీ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమాన్ని సీఐ జగదీష్ ప్రారంభించి మాట్లాడారు. గత తొమ్మిది సంవత్సరాల కాలం నుండి మండలంలో అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ మన్ననలు పొందుతున్న స్వచ్ఛంద సంస్థ 3 నెలల కాలంగా పుట్టిన రోజు, వివాహాది శుభకార్యాలు పురస్కరించుకుని దాతలను భాగస్వామ్యులు చేస్తూ ఇలాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. అందులో భాగంగా తన పుట్టినరోజున ఇలాంటి కార్యక్రమంలో పాల్గొనడం తృప్తినిస్తుందని చెప్పారు. పేద ప్రజలకు ప్రతి ఒక్కరూ అండగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మదర్ వాలంటరీ ఆర్గనైజేషన్ ఫౌండర్ సిరికొండ విక్రమ్ కుమార్, సంస్థ ప్రతినిధులు కొత్త వెంకట్ రెడ్డి, మియాపురం రమాకాంత్, కాసోజు రాజేష్, మద్దెల సంతోష్, ఎనమాల శ్రీధర్, నక్క మహేందర్ తదితరులు పాల్గొన్నార.

# పౌల్ట్రీ ఫామ్‌లో ప్రజా పంపిణీ బియ్యం

ధర్మసాగర్ అక్టోబర్ 29 (మేజర్ న్యూస్) ధర్మసాగర్ మండలం ఎలుకుర్తి గ్రామంలో ప్రైవేట్ పౌల్ట్రీ ఫామ్ లో ప్రజా పంపిణీ బియ్యాన్ని పట్టుకొని యజమానిపై కేసు నమోదు చేసినట్లు స్థానిక సీఐ ప్రవీణ్ కుమార్ మంగళవారం తెలిపారు. సిఐ తెలిపిన వివరాలు ప్రకారం మండలంలోని ఎల్కుర్తి గ్రామంలో కేయం ఆ గ్రూప్ పౌల్ట్రీ ఫామ్ లో 12 క్వింటాళ్ల బియ్యాన్ని స్వాధీనం చేసుకొని యజమాని జియో హక్కు పై కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు వారి తెలిపారు.

## రాకేష్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన మిత్రులు



మొగుళ్లపల్లి అక్టోబర్29 మేజర్ న్యూస్ (సూర్య ) మండలంలోని పాత ఇసి పేట గ్రామానికి చెందిన సూత్రపు రాకేష్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఆయన తో 2007- 2008 పదోతరగతి వరకుకలిసి చదువుకున్న మిత్రులందరు కలిసి 13 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేసి అండగా నిలిచారు.. సూత్రపు రాకేష్ మృతి తీరంలోటు అని, ఆయన మృతిని జీర్ణించుకోలేకపోతున్నామని కన్నీళ్ల పర్వతమయ్యారు.

### మొగుళ్ల పల్లి ఠాణా లో ఓపెన్ హౌస్



మొగుళ్ల పల్లి అక్టోబర్ 29 మేజర్ న్యూస్ (సూర్య ) మొగులపల్లి పోలీస్ స్టేషన్లో ఎస్సై బి అశోక్ ఆధ్వర్యంలో విద్యార్థుల కోసం ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్ ఐ విద్యార్థులకు ఆయుధాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులు విద్యార్థి దశలోనే మంచిగా చదివి భవిష్యత్తులో రాణించాలని తెలిపారు. విద్యార్థులు చెడు మార్గాలకు దూరంగా ఉండాలని పేర్కొన్నారు. విద్యార్థి దశలోనే ఒక లక్ష్యం ఎంచుకొని ముందుకు సాగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బందితోపాటు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### మొగుళ్ళపల్లిలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు బాధితులకు అందజేత



మొగుళ్ళపల్లి అక్టోబర్29 మేజర్ న్యూస్(సూర్య) అనారోగ్యంతో హాస్పటల్లో చికిత్స పొందుతూ వ్యయ ప్రయాసలకు ఓర్చిన బాధితులకు అండగా నిలిచేందుకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా చెక్కులు అందజేసినట్లు చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ రఫీ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూపాల్ పల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సూచన మేరకు జిల్లా కేంద్రానికి వచ్చి తీసుకోలేని స్థితిలో ఉన్న వారికి ఇంటికి వెళ్లి అందించాల్సిందిగా ఎమ్మెల్యే ఆదేశించడంతో మంగళవారం బాధితులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను మండల కేంద్రానికి చెందిన బత్తిని శంకరయ్య తోడేటి ప్ర మిల లకు ,అందజేశారు. ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షుడు క్యాత రాజు రమేష్, పడి దల ప్రకాష్ రావు , మల్సాని రాజేశ్వరరావు, ఏలేటి శివారెడ్డి, జైపాల్ రెడ్డి , బండారి కుమార్ స్వామి, వడ్లకొండ అశోక్, బండారి కొమురయ్య , చెక్క నరోత్తం తదితరులు పాల్గొన్నారు.

# కొత్త ప్రభుత్వం దృష్టికి జర్నలిస్టుల సమస్యలు



**- జర్నలిస్టులందరికీ యూనియన్ ఎల్లవేళలా కృషి చేస్తుంది**

**- టీయూడబ్ల్యూజే ఐజేయుతోనే హక్కుల సాధన**

**- జర్నలిస్టులకు అన్ని విధాల సహాయ సహకారాలు**

**- అర్హులైన జర్నలిస్టులు యూనియన్ సభ్యత్వం తీసుకోవాలి**

**- టీయూడబ్ల్యూజే ఐజేయు మహబూబాద్ జిల్లా అధ్యక్షుడు చిత్తనూరి శ్రీనివాస్**

మరిపెడ,అక్టోబర్ 29,మేజర్ న్యూస్(సూర్య):రాష్ట్రంలోనే అర్హులైన జర్నలిస్టులు, నిరుపేద జర్నలిస్టుల పక్షాన టియుడబ్ల్యూజే ఐజేయు నిలుస్తుందని మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు చిత్తనూరి శ్రీనివాస్ అన్నారు.రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్ కే శ్రీనివాసరెడ్డి,టియుడబ్ల్యూజే ఐజేయు రాష్ట్ర అధ్యక్షుడు విరహత్ అలీ ఆదేశానుసారం రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న యూనియన్ సభ్యుల నుంచి ఇళ్ల స్థలాల కేటాయింపులకు సంబంధించి నమోదు చేసుకున్న దరఖాస్తులను మరిపెడ, దంతాలపల్లి, నరసింహులపేట,చిన్న గూడూరు మండలాల వారిగా మంగళవారం స్వీకరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జర్నలిస్టు వెల్ఫేర్ హౌసింగ్ రాష్ట్ర కమిటీ మెంబర్ బండి సంపత్ హాజరై దరఖాస్తు పత్రాలను తీసుకున్నారు.ఈ సందర్భంగా మానుకోట జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ యూనియన్లకు అతీతంగా రాష్ట్ర అకాడమీ చైర్మన్ పిలుపుమేరకు జర్నలిస్టులందరూ ఇళ్ల స్థలాల కోసం దరఖాస్తు చేసుకోవాలని పిలుపునిచ్చారు.రానున్న రోజుల్లో అర్హులైన జర్నలిస్టులకు అన్ని విధాల సహాయ సహకారాలు అందించడానికి యూనియన్ ఎల్లవేళలా కృషి చేస్తున్నారు. ఆయా మండలాల్లో జర్నలిస్టులుగా కొనసాగుతున్న వారు ప్రభుత్వం ప్రకటించే నియమ నిబంధనలకు లోబడి ఉండేలా చూసుకోవాలని సూచించారు.దరఖాస్తుల స్వీకరణ అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హైదరాబాద్ వేదికగా రాష్ట్రంలోని అందరు జర్నలిస్టులను మూలాఖాత్ కానున్నట్లు తెలిపారు.అదే వేదికగా జర్నలిస్టుల సమస్యలను అర్హులైన జర్నలిస్టులను వారికి కావలసిన విద్య విధానాలను ప్రకటించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా నూతన ప్రెస్ క్లబ్ కమిటీలను ప్రకటించుకున్న దంతాలపల్లి, నరసింహులపేట అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి, కోశాధికారులను శాలువాతో సత్కరించి అభినందించారు. జిల్లాలోని తమకు అనుబంధం గా పని చేస్తున్న ప్రెస్ క్లబ్ లకు యూనియన్ తరపున సహాయ సహకారాలు అందిస్తామని, వారికి అన్నదండగా ఉంటామని భరోసా కల్పించారు.ఆయా కార్యక్రమాల్లో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గంధసిర రవి,జిల్లా ప్రధాన కార్యదర్శి గాడి పెల్లి శ్రీహరి,జిల్లా ఉపాధ్యక్షుడు ప్రశాంత్,జిల్లా సహాయ కార్యదర్శి జిల్లా లచ్చయ్య, జిల్లా కోశాధికారి బీవీ రమణ, జిల్లా కార్యవర్గ సభ్యులు షేక్ అక్తర్ పాషా,మరిపెడ మండల యూనియన్ అధ్యక్షుడు షేక్ సత్తార్ పాషా,మరిపెడ మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఎండి.రియాజ్ పాషా,ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి రాంపల్లి వీరాంజి,యూనియన్ ప్రధాన కార్యదర్శి మచ్చ రాజేష్, యూనియన్ కోశాధికారి పి. చంద్రశేఖర్,గౌరవ సలహాదారులు గాడి పెల్లి శ్రీశైలం,శ్రీరంగం శ్రీనివాస్, పసునూటి వేణు,సహాయ కార్యదర్శి పోతుల గోవర్ధన్, జర్నలిస్టులు వంకాయలపాటి తిరుమలరావు,రేఖ అశోక్, సంజీవ, శానవాజ్,బోడ శ్రీను,సత్య శ్రీను,సాయి, బోడపట్ల వెంకన్న,బోడ పట్ల సతీష్, టి.సురేష్, ఉప్పల రమేష్, షేక్ ఫక్రుద్దీన్,కారంపూడి వెంకటేశ్వర్లు,వెంకన్న బి, చింత వెంకన్న,దంతాలపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మురళి, సీనియర్ జర్నలిస్టులు ఈనాడు వెంకన్న,రవి, సీనియర్ కాశయ్య, నరసింహులపేట ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వెంకన్న, యూనియన్ మాజీ అధ్యక్షుడు రవి,సీనియర్ జర్నలిస్టులు విద్యాసాగర్, శ్రీనివాస్,జర్నలిస్టులు గణేష్, యాకూబ్,యాకన్న,చిన్న గూడూరు సీనియర్ జర్నలిస్టు శ్రీను,విజయ్, ఉపేందర్,శేఖర్,కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల పక్షపాతి టీయూడబ్ల్యూజే ఐజేయు

**-జర్నలిస్టు హక్కుల సాధన , సంక్షేమమే ధ్యేయంగా టీయూడబ్ల్యూజే ఐజేయు అనునిత్యం అజేయ పోరాటం**

**- టీయూడబ్ల్యూజే ఐజేయు హౌసింగ్ వెల్ఫేర్ రాష్ట్ర కమిటీ సభ్యులు బండి సంపత్ కుమార్**

**- టీయూడబ్ల్యూజే ఐజేయు జిల్లా అధ్యక్షులు చిత్తనూరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జర్నలిస్టుల ఇంటి స్థలాల దరఖాస్తుల అందజేత**



కురవి అక్టోబర్ 29, మేజర్ న్యూస్ (సూర్య):జర్నలిస్టు హక్కుల సాధన, సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తూ జర్నలిస్టుల పక్షపాతి గా టియు డబ్ల్యు జే ఐజేయు అనునిత్యం అజేయ పోరాటం చేస్తుందని టియుడబ్ల్యూజే (ఐజేయు) హౌసింగ్ వెల్ఫేర్ రాష్ట్ర కమిటీ సభ్యులు బండి సంపత్ కుమార్ అన్నారు .మంగళవారం కురవి మండల జర్నలిస్టుల ఇళ్ళ స్థలాల దరఖాస్తులను టి యు డబ్ల్యు జే ఐజేయు జిల్లా అధ్యక్షులు చిత్తనూరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో రాష్ట్ర వెల్ఫేర్ కమిటీ సభ్యులు సంపత్ కుమార్ కు అందజేశారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ యూనియన్ పోరాట ఫలితంగా జర్నలిస్టుల ఆకాంక్షను నెరవేర్చేందుకు ఇంటి స్థలాలను ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని అందుకు జర్నలిస్టుల వివరాలను ప్రభుత్వానికి అందజేయడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ప్రధానకార్యదర్శి గాడిపల్లి శ్రీహరి,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గంధసిరి రవి,దాడుల నియంత్రణ కమిటీ కో కన్వీనర్ బేతమల్ల సహదేవ్,కురవి మండల అధ్యక్షుడు గుంటి సురేష్,ప్రధాన కార్యదర్శి తేజావత్ ప్రమోద్ నాయక్, ఉపాధ్యక్షుడు గండమల్ల రోశయ్య,దూది కట్ల రవీంద్ర చారి,గడిల రంజిత్,సీరోల్ మండల ప్రధాన కార్యదర్శి మడ్డి వీరన్న తదితరులు పాల్గొన్నారు.

# గత ప్రభుత్వ హయాంలో శంకుస్థాపన కే పరిమితమైన జాతర అభివృద్ధి పనులు



### జాతరకు వచ్చే భక్తులకు ఇబ్బందులు లేకుండా చూడాలి
### వరద తాకిడికి దెబ్బతిన్న రోడ్లను త్వరితగతిన మరమత్తులు చేయాలి
### కందికొండ జాతర పనులను సమీక్షించిన డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రనాయక్

కురవి అక్టోబర్ 29, మేజర్ న్యూస్ (సూర్య):తెలంగాణలోనే ప్రసిద్ధిగాంచిన కందికొండ లక్ష్మి నరసింహ స్వామి జాతరను ప్రతి ఏటా కార్తీక పౌర్ణమి రోజున జరుపుకుంటారు.ఈ ప్రాంత ప్రజలు కొంగు బంగారంగా కొలిచే లక్ష్మి నరసింహ స్వామి జాతరకు రాష్ట్రం నలుమూలల నుండిహావచ్చే భక్తులకు ఇబ్బందులు లేకుండా చూడాలని,తగిన ఏర్పాట్లు సిద్ధం చేయాలని,డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోతు రామచంద్రనాయక్ అధికారులకు, కార్యనిర్వహక కమిటీ కి సూచనలు చేశారు. మంగళవారం జాతరపై పలు శాఖల అధికారులతో సమీక్షాసమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరదప్రవాహానికి కొట్టుకుపోయిన మట్టి రోడ్లను త్వరితగతిన మరమత్తులు చేసి పునః ప్రారంభం చేయాలని అధికారులను ఆదేశించారు.పది సంవత్సరాలు నుండి బిఆర్ఎస్ ప్రభుత్వం కందగిరి జాతర అభివృద్ధికి తోడ్పడలేదని రోడ్డు మరమ్మతులను గాలికి వదిలేసారని అభివృద్ధి పనులు శంకుస్థాపనలకేహాపరిమితమయ్యాయని ఎద్దేవా చేశారు.జాతర పేరు చెప్పి అభివృద్ధిహా నిధులన్నీ హాంఫట్ చేశారని ఆయన విమర్శించారు. అనంతరం ఎమ్మెల్యే రామచంద్ర నాయక్ జాతరకు వచ్చే భక్తులకు ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూడాలని తొర్రూరు డి ఎస్పి . క్రిష్ణ కిషోర్,మరిపెడ సి ఐ రాజు కుమార్ గౌడ్,సీరోల్ ఎస్సై సిహెచ్ నగేష్ తదితర పోలీస్ ఉన్నతాధికారులతో సమావేశమయ్యారు. కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి బండి వెంకటరెడ్డి,కురవి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వీరభద్రం గౌడ్,ఎస్సీసెల్ జిల్లాఅధ్యక్షులు గొల్లపల్లి రజనీకాంత్,మాజీ పిఎసియస్ చైర్మన్ గార్లపాటి వెంకటరెడ్డి,కురవి దేవాలయ చైర్మన్ కొర్ని రవీందర్ రెడ్డి,మాజీ ఆలయ చైర్మన్ రాము నాయక్,మరిపెడ మండల పార్టీ అధ్యక్షులు రఘువీరారెడ్డి, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి,సీనియర్ నాయకులువేణుగోపాల్ రెడ్డి,డోర్నకల్ యూత్ ఉపాధ్యక్షులు ఇస్లావత్ సుధాకర్,మండల యూత్ నాయకులు కొర్ని అనిల్,మాజీ సర్పంచ్ పద్మ,కందికొండ గ్రామ పార్టీ అధ్యక్షులు దువ్వ సైదులు,అయ్యగారి పెల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు అనిల్ కుమార్ దేశ్ ముఖ్,గ్రామ ఉపాధ్యక్షులు బత్తుల వీరన్న,గ్రామ నాయకులు ముత్తిలింగం,సిలివేరి ఉపేందర్,యాకూబ్ పాషా,మైనారిటీ సెల్ అధ్యక్షుడు పాష తదితరులు పాల్గొన్నారు.




## అకారణంగా సస్పెన్షన్ చేసిన ఏఈ ఓల సస్పెన్షన్ వెంటనే ఎత్తివేయాలి



### అధికారుల కక్ష సాధింపులపై నల్ల బ్యాడ్జీలు ధరించి
### నిరసన వ్యక్తం చేసిన ఏఈవోలు

నెల్లికుదురు అక్టోబర్ 29 మేజర్ న్యూస్(సూర్య) వ్యవసాయ విస్తరణ అధికారులుడిజిటల్ క్రాఫ్ సర్వేనుబైకాట్ చేసినందుకుఉన్నతాధికారులు అకారణంగారాష్ట్రవ్యాప్తంగ సస్పెండ్ చేసినఏ ఈ ఓ ల పైసస్పెన్షన్ ఎత్తివేయాలనిమంగళవారంకక్ష సాధింపు చర్యలపై నిరసనగామండల కేంద్రంలోని రైతు వేదికలో వ్యవసాయ విస్తరణ అధికారులు నల్ల బ్యాడ్జీలు ధరించినిరసన వ్యక్తం చేశారు.అనంతరం వారు మాట్లాడుతూసోమవారం చర్చలు జరుపుతామనిఉన్నతాధికారులు మాటిచ్చి సస్పెన్షన్ ఎత్తకపోవ డంచాలా దారుణమని అన్నారు.నిరసనవ్యక్తం చేసినవారిలో వ్యవసాయ విస్తరణఅధికారులుప్రవీణ్,రవి,మణికంఠ,కళ్యాణి,చందన పాల్గొన్నారు.

## పెద్దమ్మ తల్లి విగ్రహాన్ని దర్శించుకున్న గంట రవికుమార్



వరంగల్ ప్రతినిధి అక్టోబర్29 మేజర్ న్యూస్(సూర్య)వరంగల్ జిల్లా ములుగు రోడ్డు ఇండస్ట్రియల్ ఏరియాలో జరుగుతున్న తవ్వకాలలో బయటపడిన పెద్దమ్మతల్లి విగ్రహాన్ని మంగళవారం దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు చేసిన వరంగల్ జిల్లా బిజెపి అధ్యక్షులు గంట రవికుమార్.అనంతరం వారు మాట్లాడుతూ పురాతన విగ్రహాల వద్ద నాగసర్పాలు ఉన్నాయంటే సుమారు 1000 సంవత్సరాలు పురాతనమైనవిగా చరిత్ర ఆనవాలు ఉండవచ్చు అన్నారు.కాకతీయులు ఓరుగల్లును పరిపాలించే సమయంలో మొదటి నుండి చిట్టచివరి గణపతి దేవుడు వారు శైవామతాన్ని శివుడిని, అమ్మవారిని పూజించిన చరిత్ర మనకు ఉందన్నారు.ఓరుగల్లులో భద్రకాళి అమ్మవారు,హన్మకొండ లో హనుమద్గిరి పద్మాక్షి అమ్మవార్లు వున్నారు.గతంలో పెద్దమ్మ గడ్డ పేరు కు పెద్దమ్మ తల్లి దేవాలయం వలన కావచ్చు అన్నారు.తవ్వాకల్లో మనకి ఎక్కడికి వెళ్లిన అడుగడుగునా శివలింగలు,అమ్మవారి విగ్రహాలు బయట పడుతున్నాయి అన్నారు.ఇక్కడ పెద్దమ్మ తల్లి గుడిని నిర్మించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు కనుకుంట్ల రంజిత్ కుమార్,గడల కుమార్, ఎర్రగోళ్ల భరత్ వీర్,సోమేశ్వర్ వర్మ,తోట సురేష్, వెంకటేశ్వర్లు, మల్లికార్జున్,శరత్, పవన్ పాల్గొన్నారు.

## జమ్మి మొక్కను నాటిన గ్రామనాయకులు ఇట్టే దేవేందర్ రెడ్డి



నెల్లికుదురుఅక్టోబర్ 29 మేజర్ న్యూస్(సూర్య) మండలంలోని కాచికల్ గ్రామంలోప్రతి ఏడాది విజయదశమి రోజు పూజించే షమీ వృక్షం లేకపోవడంతోకొమ్మను తెచ్చి పూజించేపరిస్థితి ఉందనిఇక మీరెప్పుడూ ఇలాంటి పరిస్థితి ఉండకూడదని ఆలోచించి మంగళవారందుర్గాదేవి ఆలయ ఆవరణంలో గ్రామస్తులతో కలిసి గ్రామ నాయకులుదేవేందర్ రెడ్డిజమ్మి మొక్కనునాటారు.అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసమేఎటువంటిపనులైన చేయడానికి సిద్ధంగా ఉన్నామనిఅన్నారు.ఈ కార్యక్రమంలోకారోబార్ నాళం వెంకన్న,గ్రామస్తులు గట్టు సుధాకర్,గూగులోతు సుధాకర్,దర్గయ్య,గూగులోతు మోహన్,గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులుఉన్నారు.

## జయరాజు కుటుంబాన్ని పరామర్శించిన మాదిగ జాక్ నాయకులు



పర్వతగిరి (అక్టోబర్ 29) సూర్య న్యూస్ రాయపర్తి మండలం పెరికవేడు గ్రామానికి చెందిన గారే జయరాజు సోదరుడు గారే కమలాకర్ ఇటీవల అనారోగ్యం తో మృతి చెందగా మంగళవారం పెరికవేడు గ్రామం లో వారి కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించారు. వారి చిత్ర పటానికి పూల మాల లతో సంతాపం ఈ కార్యక్రమంలో జంగిలి బాబు. మాసాని యాకూబ్. చిన్నపాక శ్రీనివాస్. వల్లందాస్ వెంకన్న. కుటుంబ సభ్యులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## పదవి విరమణ చేసిన ఉపాధ్యాయునికి ఘన సన్మానం



మంగపేట, అక్టోబర్ 29, సూర్య(మేజర్ న్యూస్):మంగపేట మండలంలోని రమనక్కపేట ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న మహ్మద్ సర్వర్ పదవీ విరమణ పొందిన సందర్భంగా మంగళవారం ఆ పాఠశాల ఉపాధ్యాయులు మరియు నాన్ టీచింగ్ సిబ్బంది శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మహ్మద్ సర్వర్ మాట్లాడుతు తాను సుమారు 38 సంవత్సరాలు ఉపాధ్యాయ వృత్తిలో మంగపేట మండలంలోని రాజుపేట, వాడగూడెం, చుంచుపల్లి, రమనక్కపేట ప్రాథమిక పాఠశాలల లో విద్యాబోధనలు చేసినట్టు తెలిపారు. అనంతరం ఆ పాఠశాల ఉపాధ్యాయురాలు మధురిమ మాట్లాడుతూ ఉన్నత విద్యా సేవ అంటే చిట్ట చివరి క్షణం వరకు తరగతి గదిలో బోధన చేయడమే అని ఆ విషయంలో 100 శాతం ప్రధానోపాధ్యాయులు సర్వర్ విజయం సాధించారని అన్నారు. అంతేకాకుండా ఆయన పాఠశాలకు చేసిన సేవలు ఎన్నటికీ మరువలేనివని

## సిఈఐఆర్ ద్వారా పోగొట్టుకున్న ఫోన్ అందచేత



గార్ల అక్టోబర్ 29 మేజర్ న్యూస్ ( సూర్య )మండల కేంద్రానికి చెందిన గడిపల్లి రాజేష్ గత నెల సెప్టెంబర్ 28 తేదీన తన యొక్క మొబైల్ ను గాంధీ పార్క్ దగ్గర పోగొట్టుకొనగా తను సి ఈ ఐ ఆర్ ద్వారా ఆన్లైన్ చేసుకొగ అదే సి ఈ ఐ ఆర్ పోర్టల్ ద్వారా తన యొక్క మొబైల్ ను కనిపెట్టి మంగళ వారం గడిపల్లి రాజేష్ కి తన మొబైల్ ఫోన్ ను స్థానిక ఎస్ ఐ జీనత్ కుమార్ అందజేశారు. మండలంలో ఎవరైనా మొబైల్ ఫోన్ పోగొట్టుకుంటే సీఈఐఆర్ పోర్టల్ ద్వారా నమోదు చేసుకోవలని తద్వారా మొబైల్ ను కనిపెట్టి ఇవ్వడం జరుగుతుందని ఎస్ ఐ తెలిపారు.

# ప్రతి ఉద్యోగికి పదవి విరమణ తప్పనిసరి







ధర్మసాగర్ అక్టోబర్ 29 (మేజర్ న్యూస్) ఉద్యోగం చేసే ప్రతి ఉద్యోగి ఏదో ఒక రోజు పదవి విరమణ తప్పనిసరి అని ధర్మసాగర్ జిల్లా పరిషత్ బాలికల పాఠశాల ప్రధాన మురళి అన్నారు. మంగళవారం ఉపాధ్యాయు రాలు భాగ్యలక్ష్మి అధ్యక్షతన సహ ఉపాధ్యాయుని భారతి పదవి విరమణ కార్యక్రమాన్ని నిర్వహించారు. పదవి విరమణ అనేది వయసుకే కానీ మనసుకు కాదని వారు అన్నారు. ఎంతోమంది ఉత్తమమైన విద్యార్థిని విద్యార్థులకు దశాబ్దాలపాటు విద్యను మించిన ఉపాధ్యాయురాలు నేడు పదవి విరమణ చేయడం తప్పనిసరి అని అన్నారు. ఉపాధ్యాయులు ప్రతి విద్యార్థిని చక్కగా తీర్చిదిద్దడానికి ప్రయత్నిస్తారని మరో విశిష్ట అతిథి ధర్మ ప్రకాష్ అన్నారు. ఉపాధ్యాయులు క్రమశిక్షణతో ఉంటే తద్వారా విద్యార్థులు సైతం క్రమశిక్షణ పాటిస్తారని అందుకు మంచి ఉదాహరణగా భారతీ మేడం పనిచేశారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు విద్యార్థులు విద్యార్థులు నృత్య ప్రదర్శనలు చేశారు పాఠశాల సిబ్బంది పాల్గొని ఘనంగా పదవి విరమణ పొందిన భారతి ఉపాధ్యాయురాలని ఘనంగా సన్మానించారు.

## అకారణంగా సస్పెన్షన్ చేసిన ఏఈ ఓల సస్పెన్షన్ వెంటనే ఎత్తివేయాలి



### అధికారుల కక్ష సాధింపులపై నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేసిన ఏఈవోలు

కొత్తగూడ, అక్టోబర్, 29 (మేజర్ న్యూస్(సూర్య) వ్యవసాయ విస్తరణ అధికారులుడిజిటల్ క్రాఫ్ సర్వేనుబైకాట్ చేసినందుకుఉన్నతాధికారులు అకారణంగారాష్ట్రవ్యాప్తంగ సస్పెండ్ చేసినఏ ఈ ఓ ల పైసస్పెన్షన్ ఎత్తివేయాలనిమంగళవారం రోజున కక్ష సాధింపు చర్యలపై నిరసనగామండల కేంద్రంలోని రైతు వేదికలో వ్యవసాయ విస్తరణ అధికారులు నల్ల బ్యాడ్జీలు ధరించి నేల పై కూర్చుని నిరసన వ్యక్తం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూసోమవారం చర్చలు జరుపుతామనిఉన్నతాధికారులు మాటిచ్చి సస్పెన్షన్ ఎత్తకపోవడంచాలా దారుణమని అన్నారు. నిరసనవ్యక్తం చేసినవారిలో వ్యవసాయ విస్తరణ అధికారులు సిహెచ్ రాజు, జి వినోద్ కుమార్, ఎం ముని ప్రసాద్ సిహెచ్, యశ్వంత్, ఏ అరవింద్, ఎన్, ధరణీష్, తదితరులు పాల్గొన్నారు.